# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 271, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) ఆదివారం - 15 - డిసెంబర్ - 2024





## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
## డే లైట్ సేవింగ్ టైమ్ కు స్వస్తి..

అమెరికన్లపై చాలా భారం పడుతోందన్న ట్రంప్

ఉపయోగం కన్నా అసౌకర్యమే ఎక్కువని వ్యాఖ్య

## తొలగిన అనిశ్చితి.. హైబ్రిడ్ మోడల్‌లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ..!




ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే' కథనం

పాకిస్థాన్, దుబాయ్‌లలో మ్యాచ్‌లతో హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించిన ఐసీసీ

భారత్ ఆడే మ్యాచులతో పాటు సెమీ ఫైనల్, ఫైనల్‌లకు దుబాయ్ ఆతిథ్యం

న్యూఢిల్లీ,: 2025లో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెర పడింది. హైబ్రిడ్ మోడల్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే'లో తన కథనంలో పేర్కొంది.

# సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

- పార్టీ సభ్యత్వ సంఖ్య 73 లక్షలకు చేరుకుందన్న ముఖ్యమంత్రి
- టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి ఉన్నాయని వెల్లడి
- ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను అభినందించిన చంద్రబాబు
- పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదన్న టీడీపీ అధినేత
- కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారన్న బాబు




**అమరావతి,:** సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించిందని పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ సంఖ్య 73 లక్షలకు చేరుకుందని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నేతలను ఆయన అభినందించారు. టాప్-5లో రాజంపేట, నెల్లూరు, కుప్పం, పాలకొల్లు, మంగళగిరి నియోజకవర్గాలు ఉన్నాయన్నారు. భారీగా కొత్త సభ్యత్వాలకు తోడుగా పెద్ద సంఖ్యలో యువత, మహిళల సభ్యత్వాలు నమోదైనట్లు చంద్రబాబు తెలిపారు. క్యాడర్ సంక్షేమంతో పాటు అందరి ఎదుగుదలకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు

# వైఎస్ జగన్ పుట్టినరోజు..
# వైఎస్సార్‌సీపీ సేవా కార్యక్రమాలు

ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయం

అన్నదాతకు అండగా కార్యక్రమం సూపర్ సక్సెస్‌కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఫుల్ జోష్

పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ధర్నాలకు వైఎస్సార్‌సీపీ పిలుపు

ఈ నెల 27న కరెంట్ ఛార్జీలు తగ్గించాలంటూ నిరసన



తాడేపల్లి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 21న రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆ పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పిలుపునిస్తూ.. ఆ రోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. ఎమ్మెల్యేలు, పార్టీ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకుని.. పార్టీ నేతలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులను భాగస్వామ్యం చేస్తూ, వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్దేశించింది. మరో వైపు, అన్నదాతకు అండగా కార్యక్రమం సూపర్ సక్సెస్‌కావడంతో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఫుల్ జోష్‌లో ఉన్నాయి. ఈ ఊపులోనే.. పరిపాలన పట్టించుకోని కూటమి ప్రభుత్వానికి బుద్ధి వచ్చేలా మరిన్ని పోరాటాలను చేయాలని పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు ఇస్తున్నారు. పెంచిన కరెంటు ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ధర్నాలకు వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. ఈ నెల 27న కరెంట్ ఛార్జీలు తగ్గించాలంటూ నిరసన కార్యక్రమాలు నిర్వహించనుంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదలకు మరో పోరాటానికి సిద్ధమైంది. జనవరి 3న వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తధర్నాలు నిర్వహించనున్నారు.

## రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదు




దేశంలో రాజ్యాంగానికి, మనుస్మృతికి మధ్య ఘర్షణ జరుగుతోంది

లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడి

**న్యూఢిల్లీ,:** లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో విపక్ష నేత రాహుల్‌గాంధీ పాల్గొన్నారు. ఎందరో మేధావులు కష్టపడి రూపొందించిన రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదన్నారు రాహుల్. దేశంలో మనుస్మృతికి , రాజ్యాంగానికి పోరాటం జరుగుతోందన్నారు. లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడిగా సాగింది.

## లోక్‌సభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ..




**న్యూఢిల్లీ,:** పార్లమెంటులో రాజ్యాంగంపై రెండో రోజు చర్చ కొనసాగింది. లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమాధానం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేతలు సంధించిన ప్రశ్నలపై ఆయన సమాధానం చెప్పనున్నారు. ప్రధాని మోదీ ప్రసంగానికి ముందు లోక్‌సభలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సభా వేదికపై తన అభిప్రాయాలను వెల్లడించారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వెనుకబడిన, దళిత, రైతు, యువతను అగౌరవపరుస్తోందని రాహుల్ ధ్వజమెత్తారు. అంతకు ముందు, శుక్రవారం లోక్‌సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాజ్‌నాథ్ సింగ్ గంటకు పైగా ప్రసంగించారు. అనంతరం ప్రియాంక గాంధీ మాట్లాడారు.

# గురుకులాల్లో మార్పు తీసుకొస్తున్నాం...

## ప్రైవేటు స్కూల్స్ వచ్చాక గురుకులాల ప్రభ కొంత తగ్గింది

- గురుకులాల్లో చదివి ఎంతోమంది ఉన్నతస్థానాల్లో ఉన్నారన్న సీఎం
- గురుకులాల బాట కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నామన్న సీఎం
- డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామన్న రేవంత్ రెడ్డి
- విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి: రేవంత్ రెడ్డి




చిలుకూరు: రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం.

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదు

ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నామని గప్పాలు కొడుతున్నారని విమర్శ

14వ తేదీ వచ్చినా జీతాలు రాలేదన్న హరీశ్ రావు

ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తోన్న ప్రచారం ఆపాలన్న హరీశ్ రావు




## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!

పరీక్షల తేదీలపై అధికారుల కసరత్తు

దాదాపు ఖరారైనట్లేనని అధికారుల వెల్లడి

అధికారికంగా ప్రకటన వెలువడడమే తరువాయని వివరణ




## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై
## మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు




వైసీపీ నాయకులు ధాన్యం బస్తాలతో వెళ్లి ఫొటోషూట్లు చేశారు

విమర్శలు గుప్పించిన మంత్రి నాదెండ్ల

వైసీపీ ప్రభుత్వ బకాయిలను కూడా చెల్లించామని వెల్లడి

చంద్రబాబు, పవన్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తుంటారన్న మంత్రి

## ఏపీలో రెడ్ బుక్ పాలన..
## రాజ్యాంగంపై చర్చలో ఎంపీ గురుమూర్తి




టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతోంది

కూటమి ప్రభుత్వం కేవలం వట్టి మాటలకే పరిమితమైంది

75 ఏళ్ల ఈ రాజ్యాంగ ప్రయాణంలో ఎంతో ప్రగతి సాధించాం

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం..
# డే లైట్ సేవింగ్ టైమ్ కు స్వస్తి..

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: అమెరికా తదుపరి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రజలకు అసౌకర్యంగా మారిన డే లైట్ సేవింగ్ టైమ్ ను రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. డే లైట్ సేవింగ్ టైమ్ వల్ల అమెరికన్లపై చాలా భారం పడుతోందని ఆరోపించారు. రిపబ్లికన్ ప్రభుత్వం ఇలాంటి వాటిని సరిచేసి ప్రజలకు మరింత సౌకర్యవంతమైన పాలన అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. తాను ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వెంటనే ఈ నిర్ణయం అమలు చేయడానికి ప్రయత్నిస్తానని వివరించారు. దీంతో ఏటా రెండుసార్లు టైమ్ ను సరిచేసుకునే ఇబ్బంది నుంచి ప్రజలకు విముక్తి కలుగుతుందని, దేశంపై ఆర్థిక భారం కూడా తగ్గుతుందని ట్రంప్ వివరించారు.

డే లైట్ సేవింగ్ టైమ్ అంటే..

అమెరికా సంయుక్త రాష్ట్రాల విస్తీర్ణం చాలా ఎక్కువనే విషయం తెలిసిందే. యూఎస్ఏలోని కొన్ని ప్రాంతాలు వివిధ టైమ్ జోన్ లలో ఉన్నాయి. ఈ క్రమంలోనే పగటిపూట సమయాన్ని ఆదా చేసే ఉద్దేశంతో తీసుకొచ్చిందే 'డే లైట్ సేవింగ్ టైమ్'(డీఎస్ టీ). దీని ప్రకారం.. మార్చిలో పగటి పూట వెలుతురు ఎక్కువగా ఉన్నపుడు గడియారాన్ని ఒక గంట ముందుకు జరుపుతారు. తిరిగి నవంబర్ లో ఒక గంట వెనక్కి జరుపుతారు. దీని ఉద్దేశం పగటి సమయాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకోవడమే. ఏటా మార్చి రెండవ ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గడియారాన్ని గంట ముందుకు తిప్పి 3 గంటలు చూపించేలా మార్చుతారు. తిరిగి నవంబర్ మొదటి ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో గడియారాన్ని 1 గంట చూపించేలా మార్చేస్తారు

# తొలగిన అనిశ్చితి..
## హైబ్రిడ్ మోడల్‌లోనే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ..!

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ,: 2025లో పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలో నెలకొన్న అనిశ్చితికి తెర పడింది. హైబ్రిడ్ మోడల్‌లోనే ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. ఈ మేరకు బీసీసీఐ, పీసీబీ అంగీకరించాయని 'ఇండియా టుడే'లో తన కథనంలో పేర్కొంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కూడా పాకిస్థాన్, దుబాయ్‌లలో మ్యాచ్‌లతో హైబ్రిడ్ మోడల్‌ను ఆమోదించిందని తెలిపింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు టీమిండియాను పంపేందుకు బీసీసీఐ నిరాకరించిన విషయం తెలిసిందే. దాంతో పీసీబీ కూడా మొదట హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహణకు ససేమీరా చెప్పింది. కానీ, చివరికి దిగొచ్చి హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించింది.

హైబ్రిడ్ మోడల్ నిర్వహణలో కొన్ని కీలక అంశాలు..

టోర్నీ షెడ్యూల్ ప్రకారం మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోని వేదికలపై జరుగుతాయి. అయితే, భారత్ ఆడే మ్యాచులతో పాటు సెమీ ఫైనల్, ఫైనల్‌లకు దుబాయ్ ఆతిథ్యం ఇస్తుంది. భారత్ సెమీఫైనల్, ఫైనల్ చేరితే ఆ రెండు మ్యాచ్‌లకు దుబాయ్ వేదిక కానుంది. ఒకవేళ నాకౌట్ దశకు ముందే టీమిండియా ఎలిమినేట్ అయితే మాత్రం సెమీ ఫైనల్స్, ఫైనల్ పాకిస్థాన్‌లోనే జరుగుతాయి. భారత్ మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇచ్చే అవకాశాన్ని కోల్పోయినందుకు పీసీబీకి ఎటువంటి పరిహారం లేదు. బదులుగా పీసీబీ 2027 తర్వాత ఐసీసీ మహిళల టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇస్తుంది. ఇంతకుముందు పాకిస్థాన్‌కు భారత్ రాకపోతే, 2026లో జరిగే టీ20 ప్రపంచ కప్‌కు తాము కూడా తమ జట్టును సరిహద్దు దాటి పంపబోమని ఐసీసీకి పీసీబీ తెలిపింది. అయితే, ఈ టోర్నమెంట్‌కు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తాయి. దాంతో పాక్ తన మ్యాచ్‌లను శ్రీలంకలో ఆడే వెసులుబాటు ఉంటుంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ ఐసీసీ షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9 మధ్య జరగాల్సి ఉంది. ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. ప్రతి గ్రూప్ నుంచి టాప్‌లో ఉన్న రెండు జట్లు సెమీ ఫైనల్‌కు వెళ్తాయి. కాగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన పాకిస్థాన్, భారత్‌ల మధ్య జరిగే మ్యాచ్‌కు మొదట పీసీబీ లాహోర్‌ను వేదికగా ప్రతిపాదించింది. అది ఇప్పుడు దుబాయ్‌లో జరగనుంది.

## ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి
# ప్రభుత్వం సాధించిందేమీ లేదు

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాధించిందేమీ లేదని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 14 రోజులు గడిచినా ఇంకా జీతాలు రాలేదని మండిపడ్డారు. ఒకటో తేదీ నాడే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు గప్పాలు కొట్టారని, కానీ ఈ నెల 14వ తేదీ వచ్చినా అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు వేతనాలు చెల్లించలేదని విమర్శించారు. పది నెలలుగా అంగన్‌వాడీ కేంద్రాలకు అద్దెలు చెల్లించని దుస్థితి నెలకొందన్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఉద్యోగులను కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఉత్తర్వులు ఉంటే తప్ప హక్కుగా రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారిని, వారి కుటుంబాలను క్షోభకు గురి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, రిటైర్డ్ టీచర్లు, ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు... ఇలా ఎంతోమందికి సకాలంలో వేతనాలు రావడం లేదని, దీంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు చేస్తున్న ప్రచారం ఇకనైనా ఆపాలన్నారు.

## తెలంగాణలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ ఖరారు!

మొదటి పేజి తరువాయి

**హైదరాబాద్, :** ఇంటర్ పరీక్షల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని, షెడ్యూల్ ఖరారు చేసే అంశం తుది దశలో ఉందని అధికార వర్గాలు తెలిపాయి. షెడ్యూల్ దాదాపుగా ఖరారైందని వివరించాయి. వచ్చే వారంలో అధికారికంగా షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అనధికారిక సమాచారం ప్రకారం.. మార్చిలో పరీక్షలు నిర్వహించాలని, ఆ నెలాఖరులోగా అన్ని పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి అనుగుణంగా మార్చి 3వ తేదీ నుంచే ఇంటర్ పరీక్షలు ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇంటర్ అన్ని గ్రూపులకు చెందిన పరీక్షలు నిర్వహించేందుకు దాదాపు 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. నెలాఖరులోగా పరీక్షలు పూర్తిచేయాలంటే మార్చి 3న పరీక్షలు ప్రారంభించాల్సి ఉంటుందని అధికారులు చెప్పారు. ఇక, ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ ఫిబ్రవరిలో పూర్తిచేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఇంటర్ పరీక్షల ఫీజు గడువు డిసెంబర్ 3 తో ముగియగా ఆలస్య రుసుముతో జనవరి 2 వరకు ఫీజు చెల్లించే అవకాశం ఇంటర్ బోర్డ్ కల్పించింది. రూ.2 వేల ఆలస్య రుసుముతో ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపింది. తెలంగాణ వ్యాప్తంగా సుమారు 9 నుంచి 10 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరవుతారని ఇంటర్ బోర్డ్ అధికారులు తెలిపారు. దీనికి తగ్గట్లు రాష్ట్రంలో పరీక్షలకు ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.

## ఏపీలో రెడ్ బుక్ పాలన..
## రాజ్యాంగంపై చర్చలో ఎంపీ గురుమూర్తి

మొదటి పేజి తరువాయి

ఢిల్లీ: ఏపీలో రాజ్యాంగం బదులుగా రెడ్ బుక్ పాలన జరుగుతోందని ఎంపీ గురుమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగంపై లోక్‌సభలో చర్చ సందర్భంగా వైఎస్సార్‌సీపీ తరఫున ఆయన పాల్గొన్నారు. టీడీపీ ఇచ్చిన హామీలు అమలు చేయలేకపోతోందని.. కూటమి ప్రభుత్వం కేవలం వట్టి మాటలకే పరిమితమైందన్నారు. గత వైఎస్ జగన్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి, పారదర్శకతకు అద్దం పట్టిందన్న గురుమూర్తి.. జగనన్న విద్యా దీవెన, అమ్మఒడి, వైఎస్సార్ చేయూత లాంటి పథకాలు అణగారిన వర్గాలకు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. ఈ పథకాలు ఆయా వర్గాలను పైకి తీసుకొచ్చాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీల అభ్యున్నతికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, వారి అభివృద్ధికి పాటుపడ్డారు. రాజ్యాంగం ఒక జీవన పత్రం. అసమానతలను తగ్గించే ఒక సాధనం రాజ్యాంగం. సామాజిక న్యాయం, స్వేచ్ఛ, సోదర భావనకు రాజ్యాంగం పెద్దపీట వేసింది. కేశవానంద భారతి కేసు రాజ్యాంగం పునాదులను మరోసారి నిర్వచించింది. 75 ఏళ్ల ఈ రాజ్యాంగ ప్రయాణంలో ఎంతో ప్రగతి సాధించాం." అని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. "ప్రపంచంలోనే అద్భుతమైన ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించింది. అనేక కోట్ల మంది ఓటర్లు ప్రజాస్వామ్య ప్రక్రియలో పాలుపంచుకున్నారు. మన రాజ్యాంగ సంస్థలపై విశ్వాసాన్ని ప్రకటించారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు నిర్ణయాత్మక చర్యలు తీసుకున్నారు. వ్యవసాయ ఎకానమీ నుంచి ప్రపంచంలోనే ఐదో ఆర్థిక శక్తిగా ఎదిగింది. అక్షరాస్యతలో 74 శాతం సాధించాం. జీవన స్థాయి 70 ఏళ్లకు పెరిగింది. వాతావరణం మార్పులు జీ-20 విషయాల్లో భారత ప్రపంచం నాయకత్వం వహిస్తుంది. పెరుగుతున్న ఆర్థిక సమానతలు ఇంకా సవాలుగానే పరిణమిస్తున్నాయి. ఆర్థిక అసమానతలు, లింగ అసమానత్వాన్ని రూపుమాపితేనే నిజమైన సమానత్వం వస్తుంది" అని ఎంపీ గురుమూర్తి చెప్పారు.

## సభ్యత్వ నమోదులో టీడీపీ సరికొత్త రికార్డు సృష్టించింది

ఈ మేరకు పార్టీ కార్యాలయంలో టీడీపీ సభ్యత్వ నమోదుపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. చంద్రబాబు ఇంకా మాట్లాడుతూ.. "పార్టీని బలోపేతం చేస్తూ ప్రజలకు సేవ చేస్తేనే రాజకీయాల్లో కొనసాగుతారు. పనితీరు ఆధారంగా గుర్తింపు ఉంటుంది. పార్టీ వల్లే ఏ పదవైనా అని గ్రహించి ప్రవర్తించాలి. కష్టపడనిదే ఏదీ రాదనే విషయం ప్రతిఒక్కరూ గ్రహించాలి. ప్రజలు, పార్టీకి సేవ చేయకుండా పదవులు ఇమ్మనడం సరికాదు. కొందరు పదవులు వచ్చేశాయని పార్టీని నిర్లక్ష్యం చేస్తున్నారు. మరికొందరు ఎమ్మెల్యేలు అయ్యామని నిర్లక్ష్యం చేస్తున్నారు. పదవులు తప్ప ఊరికే పార్టీలో ఉన్నామంటే కుదరదు" అని చంద్రబాబు అన్నారు.

# రాజ్యాంగాన్ని బీజేపీ గౌరవించడం లేదు

మొదటి పేజి తరువాయి




దేశంలో మనుస్మృతికి , రాజ్యాంగానికి పోరాటం జరుగుతోందన్నారు. లోక్‌సభలో రాజ్యాంగంపై శనివారం రెండో రోజు చర్చ వాడివేడిగా సాగింది. కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ రాజ్యాంగంపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమయంలో, అతను అదానీ, అగ్నివీర్, పార్శ్వ ప్రవేశానికి సంబంధించి మోదీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డాడు. శుక్రవారం రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి ప్రియాంక గాంధీ స్పందించారు. రెండో రోజు డిసెంబర్ 14న పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు. కాగా, ఇవాళ సాయంత్రం 5.45 గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తారు. రాజ్యాంగంపై చర్చకు ప్రధాని మోదీ సమాధానం ఇవ్వనున్నారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ అభయ అంశాన్ని ప్రస్తావించారు. మన రాజ్యాంగం ఆలోచనల సమాహారమని అన్నారు. రాజ్యాంగం జీవిత తత్వశాస్త్రం. మన సంస్కృతికి సంబంధించిన ఆలోచనలు రాజ్యాంగంలో ప్రతిబింబిస్తాయి. రాజ్యాంగంలో ప్రాచీన వారసత్వం ఉంది. మనుస్మృతి రాజ్యాంగం కంటే గొప్పదని ఆరెస్సెస్ అభివర్ణించిందని రాహుల్ గాంధీ అన్నారు. మనుస్మృతి రాజ్యాంగానికి అతీతమైనదని సావర్కర్ అన్నారు. మీరు ఎవరిని ఆరాధిస్తారో ఆయనే రాజ్యాంగంలో భారతీయత అని చెప్పారని రాహుల్ అన్నారు. బాబాసాహెబ్ ఆశయాలను రాజ్యాంగంలో చూస్తున్నామని రాహుల్ అన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ద్రోణాచార్య, ఏకలవ్యలను ప్రస్తావించారు. ద్రోణాచార్యుడు ఏకలవ్యుని బొటనవేలును కత్తిరించినట్లే, మీరు భారత యువకుల బొటనవేలును కత్తిరించారని ఆయన మండిపడ్డారు. దేశంలోని వ్యాపారవేత్తలను తిడుతున్నారు. ప్రతిభను, బలాన్ని బీజేపీ కొల్లగొట్టాలన్నారు. పేపర్ లీక్ ద్వారా యువత ఆశలపై నీళ్లు చల్లారన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ హత్రాస్ అంశాన్ని లేవనెత్తారు. నిందితులు బయట తిరుగుతున్నారని, బాధితురాలి కుటుంబాన్ని ఇంట్లో బంధించారని తెలిపారు. తమ కుమార్తె అంత్యక్రియలు చేసేందుకు బాధిత కుటుంబాన్ని అనుమతించలేదన్నారు. ఇక యూపీలో మనుస్మృతి వర్తిస్తుందా, రాజ్యాంగం కాదా? బీజేపీ వాళ్లు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని రాహుల్ ఆరోపించారు. సంభాల్ అంశాన్ని కూడా ప్రస్తావించారు. సంభాల్‌లో ఐదుగురిని హత్య చేశారని రాహుల్ అన్నారు. ఇది రాజ్యాంగంలో ఎక్కడ వ్రాయబడింది? బీజేపీ ప్రజలు ఒక మతంతో మరో మతంతో గొడవ పడుతున్నారు. మన భావజాలం, భారత కూటమి దేశంలో రాజ్యాంగాన్ని స్థాపించడమే అని రాహుల్ స్పష్టం చేశారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలోని సంస్థలను కబ్జా చేశారని అన్నారు. దేశంలో రాజకీయ సమానత్వం అంతమైందని మండిపడ్డారు. తమ మొదటి అడుగు కుల గణన అని, దీని తర్వాత కొత్త తరహాలో రాజకీయాలు జరగనున్నాయన్నారు. 50 శాతం రిజర్వేషన్ల గోడను బద్దలు కొడతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. రాజ్యాంగంపై చర్చ సందర్భంగా రాహుల్ ప్రసంగంపై బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ స్పందిస్తూ.. రాహుల్ కు రాజ్యాంగం గురించి తెలియదన్నారు. రాజ్యాంగ బలంతో ఎమర్జెన్సీ ముగిసింది. రాజ్యాంగాన్ని మోస్తూ తిరిగేవాళ్లు కూడా చదవాల్సిందే. వారు రాజ్యాంగంలోని పేజీలను కూడా తెరవలేదు. రాజ్యాంగం అధికారం ద్వారా ఇందిరకు చిత్రహింసల నుండి విముక్తి లభించింది. కాంగ్రెస్ హయాంలో సిక్కుల గొంతు కోశారని వఅనురాగ్ ఠాకూర్ విరుచుకుపడ్డారు.

# లోక్‌సభలో రాజ్యాంగంపై వాడివేడి చర్చ..

మొదటి పేజి తరువాయి



అంతకు ముందు, శుక్రవారం లోక్‌సభలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. దీనిపై విపక్షాల నుంచి కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. రాజ్‌నాథ్ సింగ్ గంటకు పైగా ప్రసంగించారు. అనంతరం ప్రియాంక గాంధీ మాట్లాడారు. పార్లమెంటులో ప్రియాంక గాంధీ చేసిన మొదటి ప్రసంగం ఇదే కావడం విశేషం. రాజ్‌నాథ్ సింగ్ ప్రతి ప్రకటనపై ప్రియాంక గాంధీ స్పందించారు. ఎన్డీయేకు చెందిన జగదాంబికా పాల్, అభిజిత్ గంగోపాధ్యాయ, జేడీయూకి చెందిన రాజీవ్ రంజన్ సింగ్ అలియాస్ లాలన్ సింగ్, ఎల్జేపీకి చెందిన శాంభవి చౌదరితో పాటు పలువురు ఎంపీలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. మరోవైపు, ప్రియాంకతోపాటు, ప్రతిపక్షం నుండి, ఎస్పీ నుండి అఖిలేష్ యాదవ్, టిఎంసి నుండి మహువా మొయిత్రా, డిఎంకె టిఆర్ బాలు, శివసేన ఉద్ధవ్ వర్గం నుండి అరవింద్ సావంత్ సహా ఇతర ఎంపీలు ఇందులో పాల్గొన్నారు. రాజ్యాంగంపై చర్చిస్తూ రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ రాజ్యాంగం కేవలం చట్టబద్ధమైన పత్రం కాదని, అది దేశ ఆకాంక్షలకు ప్రతిబింబమని అన్నారు. రాజ్యాంగం నుంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునే హక్కు మనకుంది. రాజ్యాంగం మనకు సబ్జెక్ట్ నుండి పౌరుడి హోదాను ఇచ్చింది. రాజ్యాంగం మనకు ప్రాథమిక హక్కులను కల్పించింది. మన రాజ్యాంగం సర్వ సమర్థత కలిగి ఉంది. రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వామ్యులైన మహానుభావులకు నమస్కరిస్తున్నానని రాజ్‌నాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రియాంక గాంధీ తన తొలి ప్రసంగంలోనే ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాజ్యాంగం, నెహ్రూ, ఇందిర, నియంతృత్వం, కుల గణన, ప్రేమ దుకాణం వంటి వాటిపై రాజ్‌నాథ్ కాంగ్రెస్‌పై దాడి చేశారు. దీనికి ప్రియాంక గాంధీ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రియాంక సంభాల్ నుండి రాజ్యాంగాన్ని, ఉన్నావ్ నుండి మణిపూర్ వరకు ప్రభుత్వాన్ని తప్పుబట్టారు. ప్రధాని మోదీ సభలో రాజ్యాంగ పుస్తకాన్ని తన నుదిటిపై పెట్టుకున్నారని ప్రియాంక అన్నారు. సంభాల్-హత్రాస్-మణిపూర్‌లో న్యాయం సమస్య తలెత్తినప్పుడు, వారు పెద్దగా స్పందించలేదని ధ్వజమెత్తారు. మొత్తానికి రాజ్యాంగంపై తొలిరోజు చర్చ రసాభాసగా సాగింది. పలు అంశాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. తొలిసారి ఎంపీ అయిన ప్రియాంక గాంధీ లోక్‌సభలో తన అభిప్రాయాన్ని వెల్లడించారు. అతని మొదటి ప్రసంగంలో యాక్షన్, ఎమోషన్, దూకుడు కనిపించాయి. సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ప్రసంగంలో ఎక్కువ భాగం యూపీ సందర్భంలోనే జరిగింది. ఈడీ దాడులు, కుల గణనలపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

# గురుకులాలాల్లో మార్పు తీసుకొస్తున్నాం....

మొదటి పేజి తరువాయి



విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

## 'అన్నదాతకు అండగా వైసీపీ' నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

మొదటి పేజి తరువాయి



**అమరావతి,:** 'అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట విపక్ష పార్టీ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంపై పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కలెక్టరేట్ల వద్దకు ధాన్యం బస్తాలు తీసుకెళ్లి ఫొటోషూట్లు చేశారని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. గత సీజన్‌లో వైసీపీ ప్రభుత్వం గుంటూరు, విశాఖపట్నం, అనకాపల్లి, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో కనీస సేకరణ కూడా చేపట్టలేదని, ఎందుకు చేయలేకపోయారని మంత్రి ప్రశ్నించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎప్పుడూ రైతుల గురించే ఆలోచిస్తారని నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. రైతుల సమస్యలకు పరిష్కారాలు చూపించే విషయంలో చంద్రబాబు సర్కారు ముందుంటుందని, అన్నదాతలకు అండగా నిలుస్తుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ధాన్యం కొనుగోలు విషయంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం రైతన్నలకు బకాయిలు చెల్లించకుండా మోసం చేసిందని, వైసీపీ సర్కారు చెల్లించాల్సిన బకాయిలను కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా శనివారం ఆయన స్పందించారు. రైతులకు ఏ ప్రభుత్వం అండగా నిలబడుతుందో జనాలకు తెలుసునని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. వైసీపీ ప్రభుత్వంలో గత ఖరీఫ్ సీజన్‌లో డిసెంబర్ 13 నాటికి 9,40,936 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే సేకరించారని, అయితే కూటమి ప్రభుత్వం ఈ సీజన్‌లో ఇప్పటికే 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించిందని ఆయన వివరించారు. ఈ ఏడాది సంక్రాంతి పండుగ రాకముందే రైతుల కళ్లల్లో సంతోషం కనిపిస్తోందని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, దళారులకు తక్కువ ధరకే అమ్ముకోవదని ఆయన పునరుద్ఘాటించారు. ధాన్యం విక్రయాల విషయంలో రైతులను ఎవరైనా ఇబ్బంది పెట్టారని తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్ ఇచ్చారు.

## దక్షిణ కొరియా అధ్యక్షుడికి గట్టి ఎదురుదెబ్బ.. అభిశంసన తీర్మానానికి ఆమోదం



సియోల్: దేశంలో ఎమర్జెన్సీని ప్రకటించి చి క్కుల్లో పడ్డారు దక్షిణ కొరియా అధ్యక్షుడి యూన్ సుక్ యోల్. ఇటీవల మార్షల్ లా ప్రయోగించిన దక్షిణ కొరియా అధ్యక్షుడి యూన్ సుక్ యోల్‌పై అభిశంసన తీర్మానానికి ఆ దేశ పార్లమెంట్(నేషనల్ అసెంబ్లీ) ఆమోదం తెలిపింది. నేషనల్ అసెంబ్లీలో 204 మంది ఎంపీలు.. యూన్ సుక్ యోల్ తప్పుకోవాలని (అభిశంసన తీర్మానానికి అనుకూలంగా) ఓటు వేయగా, 85 మంది అభిశంసన తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. ఇటీవల ఆయనపై ఒకసారి నేషనల్ అసెంబ్లీలో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా, శనివారం మరోసారి ఓటింగ్ నిర్వహించారు. ఫలితంగా 204-85 ఓట్ల తేడాతో అభిశంసన తీర్మానం పాస్ అయ్యింది. దీంతో ఆయన పదవిని కోల్పోయే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కాగా, దేశంలో ప్రతిపక్షాలు జాతి వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయంటూ.. ఈనెల 3వ తేదీన దక్షిణ కొరియాలో మార్షల్ లా ప్రకటించారు అధ్యక్షుడు యూన్ సుక్ యోల్. ఇది ఆరు గంటల పాటు మాత్రమే కొనసాగినప్పటికీ 40 ఏళ్ల దేశ చరిత్రలో మార్షల్ లా చట్టం ప్రయోగించడం ఇదే తొలిసారి. దాంతో అధ్యక్షుడిపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. వేల సంఖ్యలో ప్రజలు బయటకొచ్చి అధ్యక్షుడు తప్పుకోవాలంటూ నినాదాలు చేశారు. అలాగే అధ్యక్షుడ్ని అరెస్ట్ చేయాలనే డిమాండ్ కూడా పెద్ద ఎత్తున వినిపించింది. ఈ నేపథ్యంలో వెనక్కి తగ్గిన యూన్ సుక్ యోల్.. ఆ ప్రకటనను ఆరు గంటల్లోనే వెనక్కి తీసుకున్నారు. అయితే ప్రతిపక్షాలు మాత్రం దీనిపై పట్టు వీడటం లేదు. అధ్యక్ష పదవికి యూన్ సుక్ యోల్ అర్హుడు కాదంటూ నేషనల్ అసెంబ్లీ వేదికగా నిరసన వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే డిసెంబర్ 7వ తేదీన ఆయనపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా, దక్షిణ కొరియా అధికార పీపుల్ పవర్ పార్టీ నేషనల్ అసెంబ్లీని బహిష్కరించారు. దాంతో అప్పటికి అధ్యక్షుడికి కాస్త ఊరట లభించింది. కానీ తిరిగి నేడు మళ్లీ అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టగా 204-85 ఓట్ల తేడాతో నేషనల్ అసెంబ్లీ ఆమోద ముద్ర పడింది.

ఆపై ఏం జరగనుంది..?

ఆ దేశ నేషనల్ అసెంబ్లీ ఆమోదం పొందిన అభిశంసన తీర్మానాన్ని రాజ్యాంగ న్యాయస్థానానికి పంపాల్సి ఉంటుంది వాటిని పరిశీలించిన పిదప రాజ్యాంగ న్యాయస్థానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. దీనికి 180 రోజుల గడువు ఉంటుంది. అదే సమయంలో అధ్యక్షుడిగా కొనసాగించాలా.. వద్దా అనేది న్యాయస్థానం పరిధిలోనే ఉంటుంది. ఒకవేళ అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే మాత్రం, తొలగించిన 60 రోజుల్లోపే ఎన్నికలు జరపాల్సి ఉంటుంది. అలా దక్షిణ కొరియా దేశాధ్యక్షుడు పదవీచ్యుడైతే మాత్రం, దేశ పరిపాలన బాధ్యతల్ని దేశ ప్రధానిగా ఉన్న హాన్ డాంగ్ హూన్ చూసుకోవాల్సి ఉంటుంది. ఇదిలా ఉంచితే రాజ్యాంగ కోర్టు కూడా ఏడుగురు జడ్జిలతో కూడిన నిర్ణయం వెలువరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ కోర్టులో ఆరు మంది జడ్జిలో మాత్రమే ఉండగా, ఇంకా ముగ్గుర్ని నియమించుకోవాల్సి ఉంది. ఒకవేళ ఆరుగురు జడ్జిలు ఏకపక్ష నిర్ణయాన్ని ప్రకటిస్తే మాత్రం అప్పుడు ఏడుగురు జడ్జిల నిర్ణయం అవసరం లేదని సదరు కోర్టుకు సంబంధించిన జడ్జి ఒకరు స్పష్టం చేశారు. ఇటీవల మార్చిన నిబంధనల ప్రకారం ఇది వర్తిస్తుందని ఆయన అంటున్నారు.

## పాముల వారి వివాహ వేడుకలో పాల్గొన్న కనిగిరి జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి



కనిగిరి, రిపోర్టర్, జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి మండలం చీరలదిన్నె పంచాయతీలో పాముల వెంకటసుబ్బయ్య కుమార్తె జ్యోతి వివాహ వేడుకలో కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అట్లా రామచంద్రరెడ్డి, వైసీపీ నాయకులు హైజాక్, మాజీ ఎంపీటీసీ బాలమాలకొండయ్య, నియోజకవర్గం యువ నాయకులు సంగటి మహేంద్ర రెడ్డి, మితికేలా తిరుపతయ్య, మల్లికార్జున, మడతల వెంకటేశ్వర్లు, మిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణం పూర్తి



సంతమాగులూరు, (శుభోదయం న్యూస్): మండలంలోని మక్కెనవారిపాలెం గ్రామంలో గత కొన్ని రోజుల క్రిందట సిసి రోడ్ల శంకుస్థాపన 10 లక్షల తో సిసి రోడ్డు నిర్మాణం పూర్తిచేసిన చేసిన విషయం తెలిసిందే. అయితే దానిలో భాగంగా ఉత్తర బజారులోని మెయిన్ రోడ్డు పక్కనే శంకుస్థాపన చేసినటువంటి సీసీ రోడ్డును గ్రామానికి చెందిన నాయకులు మోత్కూరి భగత్, కోయ శివకృష్ణ, గోరంట్ల శ్రీరామ్, పనులను శరవేగంగా చేపట్టి రోడ్లు నిర్మాణం పూర్తి చేశారు. గత కొన్ని సంవత్సరాల నుంచి ఆ రోడ్డు లేకపోవడంతో ఎంతో ఇబ్బందిగా గురైన ప్రజలు ఇప్పుడు ఈ రోడ్డు నిర్మాణం చేపట్టటంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. త్వరలోనే ఈ రోడ్డును మంత్రి చేతుల మీదగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వారు తెలిపారు.

## గుంటెయ్య స్వామి నూతన గుడి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): వెలిగండ్ల మండలం రాళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటెయ్య స్వామి గుడి ప్రారంభోత్సవంలో కనిగిరి వైసిపి ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుంటయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు తదనంతరం ఆలయ కమిటీ సభ్యులు దద్దాలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల




జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి,మండల కన్వీనర్ గజ్జెల వెంకటరెడ్డి, ఎర్రబోయిన నాగూరు యాదవ్,రామన తిరుపతిరెడ్డి,కాకర్ల వెంకటేశ్వర్లు,నారాయణ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి,ఎలికా రమణయ్య,ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,పల్నాటి భాస్కర్ రెడ్డి,శివరామిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,వెంకటస్వామి రెడ్డి,ఎంపీటీసీ గిద్దా బ్రాహ్మయ్య,సర్పంచ్ జేమ్స్, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు,మోడి నడిపి నారాయణ,గిద్దా తిరుపతయ్య,గిద్దా వెంకటయ్య,గిద్దా నడిపయ్య,ఆళ్ల చిన్న నారాయణ, ఆళ్ల లక్ష్మయ్య, తిరుపతయ్య,మేడబోయిన నారాయణ,ఆళ్ల బాలనారాయణ,అంగిరేకుల గురవయ్య,మేకల వెంకటేశ్వర్లు,గంగిరేకుల లక్ష్మయ్య,నాని, గంజి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహిద్దాం

### కనిగిరి నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ నాయకులకు, కార్యాకర్తలకు పిలుపునిచ్చిన దద్దాల



కనిగిరి, రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారి ఆధ్వర్యంలో డిసెంబర్ 15 ఆదివారం ఉదయం 10 గంటలకు బొడ్డిచావిడి సెంటర్ నందు గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించు కార్యక్రమం కలదు... కావున వైయస్ఆర్ సీపీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసినదిగా కనిగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోరడమైనది.

## అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే యువతకు ఉద్యోగాలు : యార్లగడ్డ వెంకట్రావ్




ఎనికేపాడు (శుభోదయం న్యూస్) : : రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎనికెపాడులో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ జాబ్ మేళాను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఉద్యోగాల హామీ ఇచ్చారని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నియోజకవర్గ యువతకు ఉద్యోగాలు కల్పించడమే



లక్ష్యంగా జాబ్ మేళా నిర్వహించినట్లు చెప్పారు. ఉద్యోగ మేళాకు యువత నుండి విశేష స్పందన కనిపించిందని తెలిపారు. ఉద్యోగ మేళాలో మొత్తం 3125 మంది హాజరుకాగా.. 1535 మందికి వివిధ కంపెనీల్లో ఎంపిక అయ్యారని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో కంపెనీలు వెనక్కి తిరిగి వెళ్ళిన పరిస్థితి ఏర్పడిందన్నారు. జగన్ ప్రభుత్వ పాలనలో ఉద్యోగులు కూడా నిరుద్యోగులుగా మారిపోయారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వంలో యువత గంజాయి బారిన పడ్డారన్నారు. జగన్ తన పాలనలో రాజకీయ నిరుద్యోగులకు మాత్రమే ఉపాధి కల్పించారని విమర్శించారు. “నేను కేడీసీసి బ్యాంకును అభివృద్ధి చేస్తే అప్పటి ముఖ్యమంత్రి జగన్ నన్ను ఎందుకు చైర్మన్ బాధ్యతల నుంచి తప్పించారు” అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, కార్పొరేట్ కంపెనీల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. చంద్రబాబు సర్కార్ ఏర్పడిన తరువాత మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్‌కు పునర్జీవం పోశారన్నారు. నాడు జగన్ ప్రభుత్వం పేరు చెబితేనే పరిశ్రమలు పారిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మెగా జాబ్ మేళాలో 50 కంపెనీలు పాల్గొని ఉద్యోగ కల్పనకు అవకాశాలు కల్పించారని తెలిపారు. సింగ్‌నగర్‌లో వరదలు వస్తే ఏ వైసీపీ నాయకులైన వచ్చారా అని డిగారు. “చంద్రబాబు మా మీద పోటీ చేసి గెలువు అని సవాల్ విసిరిన నాయకులు ఇప్పుడు ఏమయ్యారు” అంటూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ప్రశ్నించారు. రాష్ట్రంలో తిరిగి వెళ్ళిన కంపెనీలు వెనక్కి రావడానికి సీఎం చంద్రబాబు కృషి ఎంతో ఉందన్నారు. చిన్న చిన్న పనులు కూడా వైసీపీ ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. 60 సంవత్సరాల వయసులో పార్టీ పెట్టిన వ్యక్తి ఎన్టీఆర్ అని పేదవాడికి పట్టేడు అన్నం పెట్టాలని 2 రూపాయలకు కిలో బియ్యం పథకం తెచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఆ పథకానికి కూడా గత ప్రభుత్వం తూట్లు పొడిచిందని విమర్శించారు. ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొన్న 53 కంపెనీలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు సెలెక్ట్ అయిన వారికీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు.

## చీరాల ఓడరేవు వద్ద సామూహిక సాగర హారతి







చీరాల, (శుభోదయం న్యూస్): చీరాలలో వాడరేవు నందు గల ఆంజనేయ స్వామి ఎదురుగా పౌర్ణమి శనివారం సామూహిక సాగర హారతి కార్యక్రమాన్ని హిందూ చైతన్య వేదిక చీరాల నియోజకవర్గ ప్రముఖ డాక్టర్ తాడివలస దేవరాజు, బండారు జ్వాల నరసింహం, అర్చక స్వాములు మరియు వేద పండితులు కారంచేటి నగేష్ కుమార్, మరియు కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో స్ఫటిక శివలింగానికి పంచ అమృతలతో అభిషేకం, మంతర పుష్పం మరియు సామూహిక సాగర హారతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత ధర్మదేవత బిరుదాంకితులు శ్రీ శైవక్షేత్ర పీఠాధిపతులు, శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మచారి శివస్వామీజీ వారు, తాళ్ళాయపాలెం, గుంటూరు జిల్లా పాల్గొని పంచ అమృత అభిషేకం చేసి మరియు సగరానికి హారతి ఇచ్చారు.శ్రీ శ్రీ శ్రీ బ్రహ్మచారి శివస్వామీజీ వారు, మాట్లాడుతూ హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంల చీరాలలో ఘనంగా సాగర హారతి కార్యక్రమం నిర్వహిస్తున్నారని హిందూ బంధువులు జనవరి 5 విజయవాడలో జరుగు హిందూ శంఖారామానికి పాల్గొని జయపతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిక్కి నారాయణ, గురవయ్య రామకృష్ణ, ఓడరేవు టిడిపి నాయకులు మరియు గ్రామ పెద్దలు కారంచేటి నగేష్ కుమార్, కార్తీక్ శర్మ ,విట వెంకటేశ్, కోటి గోపి యాదవ్ , రఘు, అంబటి మారుతి రామ్, వేద శ్రీ, శ్రీనివాస్ వుల్లగంటి, డాక్టర్ శబరి గుప్త , లక్షమి శ్రీనివాస్, భవాని, శ్రీ మహాలక్ష్మి మహిళా భజన బృందం సభ్యులు, ఓడరేవు ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ విజయదుందుభి

### - నాలుగున్న రేళ్లుగా నిలిచిన ఎన్నికల ప్రక్రియకు పునరుజ్జీవం



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : గత ఐదేళ్లు నీటి సంఘాల ఎన్నికల ఊసే లేదు. దీంతో రైతులు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. 1997లో సీఎం చంద్రబాబు నీటి సంఘాలకు అంకురార్పణ చేశారు. 1999లో మొదటి ఎన్నికలు జరగగా, తర్వాత 2002, 2008, 2017లో జరిగాయి. అందులో 2008లో తప్ప మిగతా మూడుసార్లు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగానే ఎన్నికలుజరిగాయి. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2020 మార్చితో సాగునీటి సంఘాల పదవీకాలం ముగిసింది. అప్పటినుంచి సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించలేదు. ఫలితంగా సాకు నీటి వనరుల నిర్వహణ ముందుకు సాగక రైతులు ఇబ్బందులకు గురయ్యారు. నాలుగున్నర ఏళ్లుగా నిలిచిన ప్రక్రియకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సాగునీటి సంఘాలకు పునరుజ్జీవం వచ్చింది. మండల పరిధిలోని 6 సాగునీటి సంఘాలు టీడీపీ వశమయ్యాయి. శనివారం జరిగిన సాగునీటి నీటి ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు పాల్వాయి ఎన్నికల అధికారి పల్లా రామకృష్ణ ప్రకటించారు. తుమృకోట సాగునీటి సంఘం అధ్యక్షుడిగా పోట్ల నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా కొంగర నాగేశ్వరరావు, రెంటాలకు మద్దిగపు పిచ్చిరెడ్డి, ఉపాధ్యక్షునిగా దాచినేని అమరబాబు, మిట్టగుడిపాడుకు అధ్యక్షుడిగా సింహాద్రి బాపూజీ, ఉపాధ్యక్షునిగా గోవిందరెడ్డి (తేలుకుట్ల), రెంటచింతలకు అధ్యక్షుడిగా తుమ్మా ఎలీషా జోజిరెడ్డి,ఉపాధ్యక్షునిగా షేక్ వలి, పశర్లపాడుకు అధ్యక్షుడిగా వెంపటి హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా గోళ్ళ మల్లయ్య, పాల్వాయికి అధ్యక్షునిగా బెల్లంకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షున్ని ఇంకా ప్రకటించలేదు.

## కనిగిరి పెద్ద చెరువు నీటి సంఘ అధ్యక్షురాలుగా తమ్మినేని ఇందిర ప్రసన్న

### శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు కోట సురేష్

కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరిలోని పెద్ద చెరువు నీటి సంఘం ఎన్నికల్లో ఏకగ్రీవంగా శ్రీమతి ఇందిరా ప్రసన్న ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు కోట వెంకట సురేష్ వారి ధర్మపత్ని తో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దీవెనలు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు.

## ముసునూరు గ్రామంలో దేవర చెరువు నీటి సంఘం ఎన్నిక ప్రెసిడెంట్ గా గోగం కాసులు, వైస్ ప్రెసిడెంట్ గా గోపవరం గ్రామం నుంచి కుప్పాల రంగారావు నియామకం



ముసునూరు మండలం, (శుభోదయం న్యూస్):ఏలూరు జిల్లా నూజివీడు డివిజన్ పరిధిలోని ముసునూరు మండలం ముసునూరు గ్రామంలో దేవర చెరువు నీటి సంఘం ఎలక్షన్ జరిగింది. ఈ ఎలక్షన్లో ఆరుగురు నెంబర్లను ఎన్నుకున్నారు 6 నెంబర్లు కలిసి ప్రెసిడెంట్ ఎన్నుకోవడం జరిగింది. ప్రెసిడెంట్ గోగం కాసులు వైస్ ప్రెసిడెంట్ గా గోపవరం గ్రామం నుంచి కుప్పాల రంగారావును ఎన్నుకున్నారు.

## రైతుకు పశుగ్రాసం సహాయం చేసిన ఎస్ఐ





పామిడి, (శుభోదయం న్యూస్) : మండలంలోని జి. కొట్టాల గ్రామానికి చెందిన సుదర్శన్ యాదవ్ యొక్క పశుగ్రాసం ప్రమాదవశాత్తు అగ్నికి గురికావడంతో రైతు సుదర్శన్ కుటుంబీకులు లబోదిబో అన్నారు. బంగారు రామగిరి మండలంలో పని చేస్తున్న ఎస్ ఐ. సుధాకర్ యాదవ్ విషయం తెలిసిన వెంటనే మానవతా దృక్పథంతో కణేకల్ నుంచి తన సొంత డబ్బుతో ఐదు ట్రాక్టర్ల వరిగడ్డిని జి. కొట్టాల గ్రామంలోని రైతు సుదర్శన్ యాదవ్ కు వితరణగా చేర్చడమైనది. ఈ పశుగాసం విలువ దాదాపు 75 వేల రూపాయలు పైబడి ఉంటుందని, తోటి రైతును ఆదుకున్నందుకు గ్రామస్తులు అభివందనందనలు తెలిపారు. బాదితుడి కుటుంబీకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికలలో పాల్గొంటే అరెస్టు చేస్తారా? : మాజీ శాసనసభ్యులు




కావలి (శుభోదయం న్యూస్) : : భారతదేశంలో పుట్టిన ప్రతిపౌరునికి ఎన్నికలలో పాల్గొనే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఎన్నికలలో ఓటమిపాలవుతామని ప్రతిపక్ష పార్టీనాయకులనుఅరెస్టు చేయడంఅమానుషమని కావలి మాజీశాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శుక్రవారం రాత్రిబోగోలులోఅన్నాడు. రాష్ట్రంలోజరుగుతున్నఅమానుష పాలనకునిరసనగా తమపార్టీ సాగునీటిసంఘాలఎన్నికలలో పాల్గొనకూడదనినిర్ణయం తీసుకునప్పటికిబోగోలు మండలంలోతమపార్టీకన్వీనర్ మద్దిబోయినవీరరఘు ఎన్నికలకు వెళ్లేందుకు సిద్దమయ్యాడని, దాంతోస్థానిక తెలుగుదేశంనాయకులు బిట్రగుంటపోలీసులతోఅర్ధరాత్రి ఆయననుఅరెస్టుచేయించడం అమానుషమన్నారు .ఇలాంటి బెదిరింపులకుతమపార్టీ నాయకులుభయపడరని, రాబోయేకాలంలోఇందుకుతగిన మూల్యంచెల్లించుకుంటారని హెచ్చరించారు. పైకార్యక్రమంలో ఆయనవెంటబోగోలువైకాపా నాయకులు, కార్యకర్తలుఉన్నారు.

## శ్రీవారి పాదాల వద్ద శాంతి హెూమం, సంప్రోక్షణ, అన్నసంతర్పణ





బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : బోగోలు మండలం తాళ్లూరురోడ్డు సమీపంలోని శ్రీవారిపాదాలవద్ద శనివారం శాంతిహెూమం, ఆలయ సంప్రోక్షణ, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించడం రిగింది. ఇటీవలగుడిలోని దేవతామూర్తులచిత్రపటాలను ఒక వ్యక్తిదగ్ధంచేయడంతోఅపచారంగాభావించినదేవస్థానం నిర్వాహకులు ఆలయపూజారి వేదగిరిఆంజనేయ వరప్రసాదాచార్యులుఆధ్వర్యంలోశాంతిహెూమం, నవగ్రహపూజ, మండపారాధన, అగ్నిదేవతలప్రతిష్ట, ఆలయ సంప్రోక్షణచేశారు. అనంతరం విఘ్నేశ్వరుడు, వెంకటేశ్వరస్వామి, శ్రీవారిపాదాలచిత్రపటాలను పున ప్రతిష్టించిఅన్నసంతర్పణచేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ విశ్వంలో వేళ్లూనికొనిఉన్నసనాతనహిందూ ధర్మాన్ని, నాస్తికులుఎవరునాశనం చేయలేరని, చిత్రపటాలనుదగ్ధం చేయడం, విగ్రహాలనుధ్వంసం చేయడంవంటిదుశ్చర్యలకు పాల్పడిహిందువులమనోభావాలు దెబ్బతీసి, వారిసహనాన్ని పరీక్షించవద్దనిహెచ్చరించారు. పై కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొన్నమహిళభక్తులతో పాటు శ్రీనివాసులురెడ్డి, ప్రసాదరెడ్డి,మాలకొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటి సంఘాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయకేతనం

## బోగోలులోని అన్నిటిసిలు ఏకగ్రీవం!



బిట్రగుంట: (శుభోదయం న్యూస్) : రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి సంఘాలకు శనివారం నిర్వహించిన ఎన్నికలలో బోగోలు మండలంలోనిఅన్నిటీసీలు తెలుగుదేశంపార్టీమద్దతుదారులు ఏకగ్రీవంగాకైవసంచేసుకుని విజయకేతనంఎగురవేశారు. బోగోలుమేజర్ నీటిసంఘం ఎన్నికలలోవైకాపాఅభ్యర్థులు పోటీచేస్తారనిప్రచారం



సాగినప్పటికీ కొన్నిఅనూహ్య పరిణామాలుచోటు చేసుకోవడంతో వారుపోటీనుంచి విరమించుకున్నారు. దాంతో బోగోలుకుచెందిన మద్దిబోయిన వెంకటేశ్వర్లుఅధ్యక్షునిగా, చేబ్రోలు శ్రీధర్ ఉపాధ్యక్షునిగా, ఏకగ్రీవంగా విజయంసాధించినట్లుఎన్నికల అధికారులుప్రకటించారు. మండలంలోని 16 సాగునీటి చెరువులకుసంబంధించి 102,నాలుగుమేజరుసాగునీటి కాలువలకుసంబంధించి 48, మందిటీసీలు ఏకగ్రీవంగాఎన్నికై వారిలోనుండి20మందిని అధ్యక్షులుగా, 20మందిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఎ ారిలోఒకరుబిజెపి, ఒకరుజనసేనమద్దతుదారులు. మండలంలోని నాయకులందరూసమిష్టికృషితో ఎన్నికలప్రక్రియనుసజావుగా నిర్వహించి, ఏకగ్రీవంగాతమపార్టీ అభ్యర్థులువిజయం సాధించేందుకుకృషిచేసిన తెలుగుదేశంపార్టీనాయకులను కావలిశాసనసభ్యుడు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అభినందించాడు. పైకార్యక్రమంలోమండలకన్వీనర్ మాలేపాటినాగేశ్వరరావు, బోగోలు పట్టణఇన్చార్జి చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గనిపినేనినాగరాజు లే ళ్ళపల్లిసుధీర్ బాబు, గోచిపాతల సంజయ్, సుభానితదితరులు ఉన్నారు.

## దక్షిణ మధ్య రైల్వే కార్మిక

## సంఘం ఎన్నికల్లో మజ్దూర్ యూనియన్ విజయకేతనం




బిట్రగుంట (శుభోదయం న్యూస్) : : దేశవ్యాప్తంగా ఈనెల 4 5 6 తేదీలలో నిర్వహించినరైల్వేకార్మికసంఘంగుర్తింపుఎన్నికలలోదక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ విజయకేతనం ఎగరవేసినట్లుశనివారం ఆసంఘంబిట్రగుంటశాఖచైర్మన్ మద్దిబోయినశేఖర్ తెలిపాడు. ఈసందర్భంగాతమసంఘానికిమద్దతుగాఓట్లువేసినకార్మికులకు ఆయన ధన్యవాదాలుతెలిపాడు. బిట్రగుంటలోని పిడబ్ల్యూఐవై కార్యాలయమువద్ద సంబరాలునిర్వహించి, బాణాసంచాకాల్చి, కేకులుతినిపించుకున్నారు. అనంతరం సిఅండ్ డబ్ల్యు, ఐ ఓ డబ్ల్యు, ఎలక్ట్రికల్ శాఖలసిబ్బందినివ్యక్తిగతంగాకలసికృతజ్ఞతలుతెలిపాడు. పైకార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ కార్యదర్శివెంకటేశ్వర్లు, ఎస్ ఎస్ ఈలు సురేష్, కృష్ణన్, విజయవర్ధన్, జేఈఈ నాగరాజు, సూరిబాబు, సుభాషిని, వంశీనాయక్ తదితరులుపాల్గొన్నారు.

## ఈ చెత్త అధికారులకు కనిపించదా..!

## గత రెండు నెలలుగా వర్షాలకు మురుగుతున్న చెత్త

### మురికి కంపుతో వ్యాధులు భయాందోళన చెందుతున్న ప్రజలు



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండలంలోని మాధవరం-1 గ్రామంలోని పలు రహదారులలో నెలల కొద్ది పారిశుద్ధ్యం పేరుకుపోయినా ఈ చెత్త అధికారులకు కనిపించదా దీని ప్రభావం వల్ల అంటు రోగాలు దరిచేరతాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.రోడ్డు నెంబర్ 13 లోని పాత పంచాయతీ కార్యాలయం వెనుక భాగాన,శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఆలయ ప్రాంగణం వద్ద నెలల కొద్ది చెత్త పేరుకుపోయింది.వర్షపు నీరు నిలిచి బురదతో దర్శనమిస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు నీరు నిల్వ వల్ల లార్వా ఉత్పత్తి చెంది సీజన్ వ్యాధులు ప్రభలించే అవకాశం ఉంది.నెలల గడుస్తున్న గ్రామంలో పారిశుధ్యం లోపం ఉన్నా అధికారుల నిర్లక్ష్య ధోరణి వీడి తక్షణమే గ్రామాల్లో పారిశుధ్యన్ని తొలగించాలని గ్రామ ప్రజలు కోరారు.

## ప్రతి ఒక్క ఎకరాకు నీరు అందిస్తాం

## కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



కావలి (శుభోదయం న్యూస్) : కావలి నియోజకవర్గ రైతులు, ప్రజలు తన పై, కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు శనివారం ఎమ్మెల్యే ను కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కలిసి సత్కరించారు. ఎన్నికల్లో గెలిచిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. భారీగా విచ్చేసిన వారితో టిడిపి కార్యాలయం వద్ద కోలాహలం నెలకొంది. పండుగ వాతావరణం కనిపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో మేజర్ కాలువలు 8, మైనర్ చెరువులు 58, మీడియం కాలువలు 14 ఉన్నాయని, మొత్తం 588 టీసీలకు గాను 587 టిసిలకు ఎన్నికలు జరగడం జరిగిందని, 587 టిసిలు ఏకగ్రీవం కావడం జరిగిందన్నారు. 587 టీసీలు ఏకగ్రీవం కావడం కావలి నియోజకవర్గ చరిత్రలో చారిత్రాత్మక సంఘటన అని తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీ అధిష్టానం పెద్దల ఆదేశాల మేరకు ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేయడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా దూసుకుపోతున్న ఈ ప్రభుత్వం ఉండాలని, గ్రామ గ్రామాన ప్రజల్లో బలంగా కనిపిస్తుందని తెలిపారు. కాలువలను, చెరువులను అభివృద్ధి చేసుకుంటూ చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు నీరందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క రైతును అభినందిస్తున్నానని, వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా, ఈ కష్టం రాకుండా జాగ్రత్తగా చూసుకుంటానని తెలిపారు.

# నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం



సంతమాగులూరు: (శుభోదయం న్యూస్) : మండలంలో తంగడుమల్లి-1 లో శనివారం నిర్వహించిన నీటి సంఘ ఎన్నికలలోఅధ్యక్షులుగా మాలెంపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంఅయినట్లు అధికారులు తెలిపారు. సంతమాగులూరు మండలం తంగడమల్లి 1 నీటి సంఘ అధ్యక్షులుగా మనంపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా తాసిల్దారు రవిబాబు ఎంపీడీవో చేతుల మీద ధ్రువీకరణ పత్రం అందుకున్నారు. అంతేకాకుండా మండలంలో అన్ని ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మాలంపాటి వెంకటేశ్వర్లు ని వసంత వేణుబాబు, వంకాయలపాటి హరిప్రసాద్,ముప్పాళ్ల వెంకటేశ్వర్లు%ఢ% గ్రామస్తులు నాయకులు అభినందించారు.

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుని రైతు బాంధవుడుగా

## అభివర్ణించిన జనసేన నాయకులు అంగులూరి నరసింహారావు



కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా కందుకూరు రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని రాళ్ళపాడు రిజర్వాయర్ కుడి కాల్వ గేట్ మరమ్మతులకు నిర్విరామమైన శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతు బాంధవుడు అని జనసేన నాయకులు అంగులూరి నరసింహారావు అభివర్ణించారు. ఈసందర్భంగా నరసింహారావు తన సందేశాన్ని ఇస్తూ కందుకూరు రైతులకు ప్రజలకు రాళ్ళపాడు రిజర్వాయర్ జీవనాడి వంటిది. గత వైకాపా ప్రభుత్వ కాలంలో ఈ రిజర్వాయర్ కి సంబంధించి ఎలాంటి ఆధునీకరణ పనులు చేపట్టక పోగా కనీసం గేట్లు తలుపులకు అంత గ్రీజు పూసిన పాపాన పోలేదు. కేవలం చేపల చెరువుగా భావించి సంపూర్ణ నిర్లక్ష్యం చేశారు. ఈ సంవత్సరం సమృద్ధిగా వర్షాలు కురవడం తో రిజర్వాయర్ లోకి పూర్తి స్థాయి లో నీరు చేరింది అన్న రైతుల ఆనందం ను కుడి కాల్వ గేట్ మరమ్మతులకు రైతుల్లో ఆందోళనకు గురి చేసింది. ఈ పరిస్థితుల్లో రైతుల ఆవేదన ఆందోళన దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గత నాలుగు రోజులుగా అర్ధరాత్రి రెండు గంటల వరకు ఇరిగేషన్ అధికారులు నిపుణులు ద్వారా పని చేయించి మొరాయించిన గేట్లు తెరిచి అర్ధరాత్రి సమయంలోనే గంగమ్మ తల్లికి పూజలు నిర్వహించి నీరు విడుదల చేశారు. ఈవిధంగా విపత్కర పరిస్థితుల్లో రైతుల కోసం శ్రమించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రైతు బాంధవుడు గా చెప్పడం లో అతిశయోక్తి లేదు. అలాగే ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి ఇరిగేషన్ అధికారులు నిపుణులకు కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు అని నరసింహారావు తెలిపారు.

# అక్రమ కట్టడాలు పూర్తిగా తొలగించేనా!

# రెవెన్యూ మాటలు నీటి మూటలు



సిద్ధవటం మండల విలేఖరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ప్రభుత్వ స్థలంలో అక్రమ గృహ నిర్మాణ కట్టడాలు,రెవెన్యూ డీకేటి పొలాలు అక్రమాలకు గురైన కూడా మండల రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంలో రెవెన్యూ మాటలు నీటి మూటలుగా ఉన్నాయని పలువురు అభిప్రాయ వ్యక్తం చేశారు.మండలంలోని పెద్దపల్లి రెవెన్యూ సర్వే నెంబర్ 864/7 ప్రభుత్వ స్థలం నందు అక్రమ గృహ నిర్మాణం చేపట్టిన అక్రమ గృహ నిర్మాణవాసులపై నామమాత్రంగా తప్ప పూర్తిస్థాయిలో గృహం తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడంలో రెవిన్యూ యంత్రాంగం విఫలమైంది.శాఖ రాజు పల్లి రెవిన్యూ,పొలం ఉప్పరపల్లి గ్రామం సర్వేనెంబర్,1114 నందు భూ బకాసురులు ప్రభుత్వ డీకేటి భూమి చదును చేసి భూమి చుట్టూ కంచె వేశారు. పూర్తిస్థాయిలో తొలగించి ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడం లేదు నామమాత్ర చర్య



తప్ప ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. రెవెన్యూ సిబ్బంది మీన వేషాలు వేస్తున్నారని ఆ ప్రాంత వాసులు వాపోతున్నారు.అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడం విషయమై ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లతను వివరణ కోరగా అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాన్ని పూర్తిస్థాయిలో విచారించి స్వాధీనం చేసుకుంటామని ఆమె అన్నారు.

## విధేయతకు పట్టం కట్టిన ఉగ్ర

## పాలపర్తిని వరించిన సాగునీటి సంఘం చైర్మన్ పదవి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు సాగునీటి సంఘం చైర్మన్ గా పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం నకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలపర్తి మాట్లాడుతూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో సాగునీటి సంఘం చైర్మన్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని, డాక్టర్ ఉగ్ర ఆశయాలకు అనుగుణంగా పనిచేసి నియోజకవర్గంలో మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, ఫైర్ బ్రాండ్ మెంటా నరసింహారావు, తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు లకు ముఖ్యంగా కూటమి నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# సినిమాకి వెళ్లే ప్రేక్షకుడికి

# భద్రత ఎక్కడ? - సిపిఐ ప్రభాకరరావు



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- సినిమాకి వెళ్లే ప్రేక్షకుడికి భద్రత ఎక్కడ? అని స్థానిక సిపిఐ నాయకులు టి ప్రభాకరరావు అన్నారు. శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల స్థానిక వెంకటేశ్వర థియేటర్ లో విడుదలైన పుష్ప 2 సినిమాను వీక్షించడానికి వెళ్లిన స్థానిక ద్వారకా హోటల్ యజమాని వెంకట్రావు పై సౌండ్ బాక్స్ తలపై పడి కోమాలోకి వెళ్ళటం జరిగిందని ఆయన చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాలాడుతుంటే గడిచిన 10 రోజులపైన అయినా పోలీస్ రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సబబన్నారు. దీనివలన సినిమాకి వెళ్లే ప్రేక్షకులకు ఎలాంటి భద్రత ఉంది అనేది ఈ సంఘటన వల్ల థియేటర్ యాజమాన్యం యొక్క డొల్లతనం బహిర్గతమౌతోందన్నారు. ఇదిలా ఉండగా ఒక ప్రక్క అధిక టిక్కెట్ రేట్లు పెట్టి సినిమా ప్రేక్షకులను ఇబ్బందులకు గురి చేయటం ఎంతవరకు సబబని ప్రశ్నించడం జరిగింది. కనుక ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ పోలీస్ అధికారులు స్పందించి తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేయడం జరిగింది.

## హలో మాల చలో గుంటూరుని విజయవంతం చేయండి




కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): హలో మాల చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అఖిలభారత మాల సంఘాల జేఏసీ కన్వీనర్ యర్రజాల బాల నారాయణ, కనిగిరి మాలల ఐక్యవేదిక నాయకులు శాంతరాజ అన్నారుశనివారం కనిగిరి లోని మాలల కార్యాలయం నందు జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం గుంటూరులోని నల్లపాడు వద్ద నాలుగు గంటలకు జరగనున్న మాలల మహా గర్జనను విజయవంతం చేయాలని కనిగిరిలోని ఆరు మండలాల నుండి భారీ సంఖ్యలో మాలలు మాల రక్త బంధువులు అధిక సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు మాలల పంతం వర్గీకరణ అంతం జరిగి తీరాలని మాలలు కంకణం కట్టుకొని ప్రతి ఒక్కరు బల ప్రదర్శనకు భారీగా తరలిరావాలని అన్నారు కనిగిరి నియోజకవర్గం నుండి 400 మంది ఈ కార్యక్రమానికి వస్తున్నారని అందుకు తగులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు ఈ మహా గర్జన మాలల ఆత్మవిశ్వాసాలను పెంపొందించే విధంగా ఉండబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్ష కార్యదర్శులు కొటికల బాలబాదుర్ల, కోటపాటి రమణ దమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సింగరాయకొండ మండలంలో టీడీపీ ఏకగ్రీవ విజయం..!

సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):-సింగరాయకొండ మండలంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మంత్రి స్వామికి, దామచర్ల సత్యనారాయణకు, అలాగే ఇతర టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్నికైన వారు చెరువుల అభివృద్ధికి అవసరమైన చర్యలు మరియు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికైన వారి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:సోమరాజుపల్లి - 21. వెల్పుల వెంకయ్య - ప్రెసిడెంట్2. శీలం వెంకటరావు - వైస్ ప్రెసిడెంట్సోమరాజుపల్లి - 11. మండలపు గాంధీ - ప్రెసిడెంట్2. నర్ర రాంబాబు - వైస్ ప్రెసిడెంట్ పాకల - 11. బత్తుల రాజగోపాల్ రెడ్డి - ప్రెసిడెంట్2. వడ్లమూడి పొలురాజు - వైస్ ప్రెసిడెంట్పాకల - 21. బోయి రెడ్డి మురళీధర్ - ప్రెసిడెంట్2. బెల్లాల శ్రీనివాస రెడ్డి - వైస్ ప్రెసిడెంట్కనుమల్ల చెరువు1. మల్లినేని సింగయ్య - ప్రెసిడెంట్2. తన్నీరు నారాయణ - వైస్ ప్రెసిడెంట్కళికివాయ - పెద్ద చెరువు1. గణిపినేని సీతారామయ్య - ప్రెసిడెంట్2. వల్లేపు కోటేశ్వరరావు - వైస్ ప్రెసిడెంట్

బింగినిపల్లి - చెరువు

1. పూడి రోసి రెడ్డి - ప్రెసిడెంట్2. నుకసాని సుధాకర్ - వైస్ ప్రెసిడెంట్ఈ విజయంతో టీడీపీ శ్రేణులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, పండుగ వాతావరణాన్ని నెలకొల్పారు. ఎన్నికైన సభ్యులు చెరువుల అభివృద్ధి కోసం ప్రతి విధంగానూ కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## నేడే పంచముఖ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట





యాడికి డిసెంబర్ 14 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులోని వెంగమనాయుడు కాలనీ యందు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.శనివారం ప్రతిష్టించే విగ్రహాలను గ్రామంలోని అన్ని పురవీధులలో ఊరేగించారు.15వ తేదీ అదివారం ఉదయం పూజలు అర్చనలు నిర్వహించి హెూమ కార్యక్రమం నిర్వహిస్తారు. అనంతరం వినాయక విగ్రహ ప్రతిష్ఠ, నాగదేవతల విగ్రహ ప్రతిష్ఠ, పంచముఖ ఆంజనేయస్వామి ధ్వజస్థంభం విగ్రహ ది ప్రతిష్ట కార్యక్రమం జరుగునని కావున యాడికి మండల పరిసర గ్రామ ప్రజలు కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదంలు స్వీకరించి స్వామి వారి కృప పొందాలని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన నీటివినియోగ దారుల సంఘం ఎన్నికలు

## అన్నిచోట్ల ఏకగ్రీవాలే, జాడేలేని ప్రతిపక్ష వైసీపీ




యర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం మండల ఇరిగేషన్ పరిధిలోని యర్రగొండపాలెం ,మురారిపల్లె, గంగాపాలెం, వీరభద్రపురం, కొలుకుల, అమానుగుడిపాడు, జరిగిన సాగు నీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో జరిగిన 6 నీటివినియోగదారులసంఘం ఎన్నికలు రెవిన్యూ , ఇరిగేషన్ శాఖల అధికారుల నేత్రుత్వంలో ప్రశాంతంగా జరిగాయి , వైసీపీ పోటీలో లేక పోవాడంతో 6 చోట్ల ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు , మురారిపల్లె , వీరభద్రపురం ,కొలుకుల గ్రామలలో తెలుగుదేశం పార్టీ రెబల్స్ పోటీలో నిలబడేందుకు ప్రయత్నించారు , అయితే అప్పటికే ఎన్నికల తతంగా పూర్తవ్వడంతో వారు పోటీనుంచి విరమించుకున్నారు , అప్పటికే అధికారపార్టీ నాయకులు ఏకగ్రీవం చేసేందుకు చేసిన ప్రయత్నాలు సఫలం కావాడంతో ఊపిరిపిల్చుకున్నారు , యర్రగొండపాలెం ఎన్నికల అధికారి తహాశీల్దారు బాలకిశోర్ మండలంలోని అన్ని



పోలింగ్ కేంద్రాలను పర్యావేక్షించారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో జరిగే ఎన్నికలకు ప్రభుత్వ పాఠశాలలో 8 పోలీంగ్ కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ ఎన్నికలు మూడుపద్దతులలో నిర్వహించడం జరిగింది , ఏక గ్రీవం అయినప్పటికి ఆయకట్టు రైతుల అనుమతితో చేతులు ఎత్తడం పద్దతిలో అధ్యక్ష ,ఉపాధ్యక్ష ఎన్నికలు నిర్వహించారు . యర్రగొండపాలెం మండలం పరిధిలో యర్రగొండపాలెం నీటిసంఘం అధ్యక్షులుగా కొప్పర్తి వెంకటరెడ్డి , మురారిపల్లె బాశం లక్ష్మీరెడ్డి , వీరభద్రపురం బోడచెన్నవీరయ్య కొలుకుల కర్రెనరసమ్మ , అమాను గుడిపాడు పుచ్చకాయలచిన్నఅంకయ్య , గంగపాలెం మాగులూరి బక్కయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు అధికారులు వెల్లడించారు .... అయితే మండలం ఎక్కడ కూడ ప్రతిపక్ష వైసీపీ పార్టీ జాడ కనుపించక పోవాడం విశేషం.

## మేకల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు, (శుభోదయం న్యూస్): కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల చింతలపాలెంకు చెందిన మేకల కొండలరాజు రవణమ్మ గార్ల కుమారుడు మేకల మధుసూదన్ వెడ్స్ స్వర్ణ ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్లర్లు రామణబోయిన శ్రీను, నక్కా రామకృష్ణ, కొలగాని సుబ్బయ్య, పులి శ్రీను, పాపసాని శ్రీనివాసరెడ్డి, గోపవరపు విష్ణు వర్ధన్ రెడ్డి, వెలగపూడి శేఖర్,పాపసాని చంద్రమౌళి రెడ్డి,సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి,రసూల్, పెన్నా నాగార్జున, పొంకం వెంకటేశ్వర్లు, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, సర్పంచ్ పాశం కొండయ్య, గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి,మూలే రాజశేఖర్ రెడ్డి,వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి,కేతనబోయిన పెద్దన్న,తోక బ్రహ్మయ్య, పాముల చిన్న నారాయణ,ఈర్ల శ్రీను, కనమర్ల సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ పెండేకల్లులోఅయ్యప్ప స్వామి పల్లకి.కొవ్వొత్తులతో హారతి .ప్రత్యేక పూజలు చేసిన అయ్యప్ప స్వాములు...



తుగ్గలి , రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని ఆర్ఎస్ పెండేకల్లులో శనివారం అయ్యప్ప స్వామి పల్లికి,ఊరేగింపు శనివారం అయ్యప్ప గురుస్వాములు .నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి మాల ధరించిన ప్రతి ఒక్కరికి అన్నదాన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు వారు



తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, మధ్యాహ్నం ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారి ఆశీర్వాదం పొందాలని గురుస్వాములు తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని బొగ్గుల చిన్న తిమ్మప్ప, బొగ్గుల నాగేశ్వరమ్మ నిర్వహించడం జరిగింది.

## విధేయతకు పట్టం కట్టిన ఉగ్ర పాలపర్తిని వరించిన సాగునీటి సంఘం చైర్మన్ పదవి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు సాగునీటి సంఘం చైర్మన్ గా పామూరు పంచాయతీ పరిధిలోని గోపాలపురం నకు చెందిన టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి రమణయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలపర్తి మాట్లాడుతూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో సాగునీటి సంఘం చైర్మన్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని, డాక్టర్ ఉగ్ర ఆశయాలకు అనుగుణంగా పనిచేసి నియోజకవర్గంలో మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు, జిల్లా టిడిపి నాయకులు సయ్యద్ అమీర్ బాబు,ఫోర్ మెన్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి హరిబాబు, ఫైర్ బ్రాండ్ మెంటా నరసింహారావు, టిడిపి నాయకులు కోటిరెడ్డి,తెలుగు యువత కనిగిరి నియోజకవర్గం అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, బత్తుల రమణయ్య లకు ముఖ్యంగా కూటమి నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## విధేయతకు, యువతకు పట్టం కట్టిన ఉగ్ర యరగొర్ల ను వరించిన సాగునీటి సంఘం చైర్మన్ పదవి



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం రజాసాహెబ్ పేట నీటి సంఘం అధ్యక్షులుగా టిడిపి యువ నాయకులు యరగొర్ల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆశీస్సులతో సాగునీటి సంఘం చైర్మన్ గా ఎన్నిక కావడం అదృష్టంగా భావిస్తున్నానని, డాక్టర్ ఉగ్ర ఆశయాలకు అనుగుణంగా పనిచేసి నియోజకవర్గంలో మంచి పేరు వచ్చే విధంగా పనిచేస్తానని ఆయన అన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ టిడిపి యువ నాయకులు బొల్లా నరసింహారావు, తెలుగు రైతు పామూరు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, పొన్నగంటి పెద్ద రోశయ్య లకు ముఖ్యంగా కూటమి నాయకులకు కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## కామన్ డైట్ మెన్ కార్యక్రమాన్ని రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ప్రారంభం

కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి




రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి, (శుభోదయం న్యూస్) : రామగుండం నియోజకవర్గం ఉన్నటువంటి మహాత్మ జ్యోతిభా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల కామన్ డైట్ మెన్ ప్రారంభ కార్యక్రమంలో గౌరవ రామగుండం ఎమ్మెల్యే అనివార్య కారణాల వలన హాజరు కానందున ఎమ్మెల్యే అదేశాలతో వారి ప్రతినిధిగా రామగుండం కార్పొరేషన్ ఫోర్ లీడర్ మహంకాళి స్వామి పాల్గొని కామన్ డైట్ మెన్ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మహంకాళి స్వామి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఢిల్లీలో ఉన్న కారణంగా ఈకార్యక్రమంలోపాల్గొనలేకపోవడం జరిగింది.గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా 10సంవత్సరాలుగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచమని అటు విద్యార్థుల తల్లిదండ్రులు అయినా మీరు,




ఇటు మా రాజ్ ఠాకూర్ మరియు మేము అందరం ఆయాల్లా పోరాటం చేసినం అయినా కూడా విద్యార్థుల గురించి పట్టించుకున్న దాఖలు లేవు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల బౌసత్ కోసం, వారికి మెరుగైన విద్యను అందించేందుకు, విద్యార్థులు కేవలం విద్యపైన నే దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మెస్ ఛార్జీలు భారీగా పెంచడం జరిగింది అని తెలియజేసారు.సంవత్సరా కాలంలోనే సుమారుగా 100 నుండి 200 ల శాతం చార్జీలు పెంచడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం యంత్రాంగం కు పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.ప్రైవేట్ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయుల కన్న మీరు ఉన్నతమైన వారు కాబట్టి ఈ ప్రభుత్వం ఉద్యోగం సంపాదించి విద్యను అందిస్తున్నారు. కాబట్టి ఉపాధ్యాయులకు నదొక సూచన మీరు శ్రద్ధగా బోధించి ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల కన్నా మెరుగైన విద్యను అందిస్తున్న తరుణంలో మీకు శుభాకాంక్షలు. ఎమ్మెల్యే దృష్టికి సీసీ రోడ్డు సమస్య గురించి చెప్పడం జరిగింది , ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి సీసీ రోడ్డు వేయడం జరిగింది. ఇంకా ఈ పాఠశాలకు సంబంధించిన ఎలాంటి సమస్య ఉన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనిరండి, రామగుండంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో విజయం సాధించడానికిఉత్సాహవంతులకు ఎమ్మెల్యే అనేక ప్రోత్సాహకాలు ఇవ్వనున్నారు కాబట్టి విద్యార్థులు ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు, విద్యార్థులుఉపయోగించుకోవాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన నివసిస్తున్న అనాధ కుటుంబానికి దుప్పట్లు పంపిణీ చేసిన కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండల కేంద్రంలో గత వారం రోజులుగా చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వృద్ధులు, చిన్నపిల్లలు బయట తిరగలేక పోతున్న సమయంలో రోజు బిక్షాటన చేసి రోడ్డు పక్కన నివసిస్తున్న ఆ అనాధ కుటుంబం తల్లితోపాటు ఇద్దరు చిన్న పిల్లలు చలికి కప్పుకోవడానికి సరైన దుప్పట్లు లేక చాలా ఇబ్బంది పడుతు రాత్రిపూట చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వలన ఇబ్బంది పడుతున్న ఇలాంటి పేద కుటుంబానికి శుక్రవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా వారికి దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కురుమ సాయిబాబా మాట్లాడుతూ రోడ్డు పక్కన నిద్రిస్తున్న అభాగ్యుల కుటుంబం చలితో ఇబ్బందులు పడుతుండడంతో వారికి దుప్పట్లు అందజేయడం ఎంతో సంతృప్తిని కలిగించిందని అన్నారు. ఒకవైపు చలి, మరోవైపు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఉన్నందున అనాధ కుటుంబానికి ఈ దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని, ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ నగేష్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు నాగం శ్రీనివాస్, శంకర్, సృజన్ గౌడ్, సర్దార్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పైపులైన్ పనులు ప్రారంభం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గత కొద్ది రోజుల క్రితం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పట్టణ కేంద్రంలోని 8 వ వార్డు రాంనగర్ కాలనీలో పర్యటనలో భాగంగా స్థానికులకు నీటి సమస్య ఉందని 30 సంవత్సరాల క్రితం వేసిన నీటి పైపులు ఉన్నాయి. గత టీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదు,పైపు లోపల ఫ్లోరిన్ రావడం బోర్ నీరు త్రాగి మేము మా పిల్లలు అనారోగ్య బారిన పడటం చేసిన కష్టం మొత్తం వైద్యానికి సరిపోతుందని ఎమ్మెల్యే కి చెప్పటం జరిగింది. వెంటనే అధికారులకి చెప్పిగా వారి ఆదేశాల మేరకు శనివారం పనులను ప్రారంభించడం జరిగింది. చెప్పిన వెంటనే స్పందించి మా కాలనీకి కొత్త పైప్ లైన్ వేయిస్తున్న ఎమ్మెల్యేకి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాచమల్ల తిరుపతి, ఏ.ఇ. మహేష్, మాజీ వార్డ్ సభ్యులు లక్ష్మీనరసింహ, బత్తిని సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ వలిగొండ మండల అధ్యక్షులు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, తమ్మల్ల కృష్ణ, మైసోళ్ళ సత్యనారాయణ, వేణు, శ్రీకాంత్, ఎండీ ఆజామ్, మహేష్, గణేష్, సాయి, స్వామి కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కనీస వేతనాలను నిర్ణయించే బోర్డు లో అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులను నియమించాలి

ఐ. కృష్ణ. ఐ ఎఫ్ టీ యు.రాష్ట్ర అధ్యక్షులు




గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్) ఈ రోజు భారత కార్మిక సంఘాల సమస్య.(ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ. మాట్లాడుతూ వై ఎస్రాజశేఖరరెడ్డి హయంలో నిర్ణయించిన కనీస వేతనాలు తిరిగి బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో పది సంవత్సరాల కాలంలో కనీసం పట్టించుకోలేదన్నారు.కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అవుతుంది.కనీస వేతనాలనుసవరించి, 75 షెడ్యూల్డ్ రంగాలకు సంబంధించిన జీ ఓ లను పెరుగుతున్న ధరలకు




అనుగుణంగా విడుదల చేయలేదు.పైగా కనీస వేతన ఛైర్మెన్ ను మాత్రమే నియమించింది.సభ్యులను నియమించకుండకాలయాపన, నిర్లక్ష్యంగావ్యవహరించింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కనీస వేతన సవరణ చట్టం సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీ ఓ లను విడుదలచేయాలని,కనీస వేతన బోర్డులో కార్మిక సంఘాలతో నియమించాలని డిమాండ్ చేస్తున్నా గాని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కనీస వేతన బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం లేకుండా చేసి,కేవలం ఐ ఎన్ టీ యు సి, ఏ ఐ టీ యు సీ.లను మాత్రమే నియమించడం కార్మికులకుఅన్యాయంచేయడమేనని,ఇది అప్రజాస్వామిక చర్య అని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు)తెలంగాణ రాష్ట్ర కమిటీ స్పష్టంచేస్తుందన్నారు.ప్రభుత్వాలు ఎంత సేపు కార్మికులకు అన్యాయం చేయడం కోసమే ప్రయత్నిస్తాయి. ఇలాంటి పరిస్థితులలో కార్మిక సంఘాలు మాత్రమే కార్మికుల పక్షాన నిలబడి పోరాడుతాయని అన్నారు.కనీస వేతన బోర్డు లో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకుండా కేవలం ఐ ఎన్ టీ యు సీ, ఏ ఐ టీ యు సీ.లకే అవకాశం ఇవ్వడం సరైంది కాదని, పై రెండు సంఘాలతో పాటు మిగతా కార్మిక సంఘాలకు కూడా విధిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.లేదంటే ఐ ఎఫ్ టి యు స్వతంత్రంగా,ఇతర కార్మిక సంఘాలతో కలిసి ఐక్యంగా ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తుంది.ఈ ప్రెస్ మీట్ లో ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, ప్రధాన కార్యదర్శి బి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్, జిల్లా నాయకులు మల్యాల దుర్గయ్య, ఎడ్ల రవికుమార్, ఐ సాంబయ్య, ప్రవీణ్, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ కు 26 వేల వేతనం, పిఎఫ్, ఈఎస్ఐ.ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలి.

బి నాగమణి.కే జీ బీ వీ (ఐ ఎఫ్ టీ యు) నాయకురాలు డిమాండ్.



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్ ): పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐ ఎఫ్ టి యు) డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాల కు పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగాతేది:14-12-2024.రోజునపాలకుర్తి మండలం లోని పుట్నూరు గ్రామం లోనికస్తూర్బా గాంధీ పాఠశాల గేట్ ముందు కే జీ బీ వీ (ఐ ఎఫ్ టీ యు) ఆధ్వర్యంలో నాన్ టీచింగ్ వర్కర్స్ నిరసన తెలియా చేశారు.ఈసందర్భంగా కే జీ బీ వీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ నాయకురాలు బి. నాగమణి




మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం గడుస్తున్న నేటి వరకు కస్తూర్బా గాంధీ విద్యాలయాల లో పనిచేస్తున్న నా టీచింగ్ వర్కర్స్ కు వేతనాలు పెంచే ఆలోచన చేయడం లేదని , కనీస వేతనం 26 వేలు ఉండాలన్నారు.సంవత్సరాల తరబడి పనిచేస్తున్న గుర్తింపు లేదని, ఉద్యోగ భద్రత లేదని, సమాన పనికి సమాన వేతనం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంతో ఈ విద్యాలయాల్లో మహిళలు వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ లోపనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ అందరినీ రెగ్యులరైజేషన్ చేసి వేతనాలు అందించాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే జీ బీ వీ (ఐ ఎఫ్ టి యు) నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ (ఐ ఎఫ్ టీ యు) మండల నాయకురాలు జీ శారధ,పీ అంజలీ,పీ రాజ్యలక్ష్మి, డీ స్రవంతి,బి శ్యామల, కే రజిత,పీ రజిని,ఈ స్వర్ణలత.తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా భవాని మాతను శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దర్శించుకున్నారు.మాతకు శంకర్ శర్మ ప్రత్యేక



పూజలు చేశారు.ఈసందర్భంగా ఆలయ ఈఓ చంద్ర శేఖర్,కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్,నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ప్రజా సేవే..నా లక్ష్యం



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :కొత్తపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన సాదు రమేష్ కూతురు వివాహానికి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం శనివారం వారికి పుస్తె మట్టెలు అందజేశారు.ఈసందర్భంగా జగన్నాథం మాట్లాడుతూ..ప్రజా సేవ చేయడం సంతృప్తిని ఇస్తుందని,నాకు మనోధైర్యమని,ప్రజా సేవే నా లక్ష్యం అని సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవకు వినియోగించడం సంతోషంగా ఉందన్నారు.పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతి పాఠం నాలో మానవత్వాన్ని పెంపొందించిందని అన్నారు.ఎంత సంపాదిస్తే ఏముంది మన అనుకున్న వారికి సహాయం చేయలేనపుడు ఆ సంపాదన వ్యర్థమని మంచితనమే మనల్ని రక్షిస్తుందన్నారు.కాగా పుస్తే మట్టెలు అందజేసినందుకు గాను కుటుంబ సభ్యులు,బందువులు కృతజ్ఞతలతో హర్షం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఏడుపాయల మాజీ డైరెక్టర్ మనోహర్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గదాస్,మాజీ వార్డ్ మెంబర్లు సోమశేఖర్,శేఖర్,రాజు,బీఆర్ ఎస్ నాయకులు భూమేష్,రైతు వేదిక మాజీ డైరెక్టర్ యాదగిరి,ఎల్లప్ప,కృష్ణ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా





పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) :ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం పౌర్ణమి పురస్కరించుకుని పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు.ఆలయ రాజగోపురం,శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండుగగా సాగింది.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల దుర్గమ్మ నామస్మరణతో మారు మోగింది.ఇందులో భాగంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు
## చేగూరి మల్లేషన్న యువసేన ఆధ్వర్యంలో





వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకులసోమవారం గ్రామంలో శనివారం మలిదశ తెలంగాణ ఉద్యమ నాయకులు భువనగిరి ముద్దుబిడ్డ కీ.శే.జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగాచేగూరి మల్లేషన్న యువసేన సభ్యులు,చేగూరి వంశీ రాజ్ ఆధ్వర్యంలో కీ.శే. జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిట్టా బాలకృష్ణారెడ్డి తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి తెలంగాణ ఉద్యమాన్ని దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ కలలు తదితర ప్రదర్శనలు ఢిల్లీ ప్రజలకు చూపించిన మహానుభావుడు మన జిట్టా బాల కృష్ణారెడ్డి భువనగిరి నియోజకవర్గంలో త్రాగునీరు కోసం ఎన్నో గ్రామాలలో సొంత నిధులతో వాటర్ ఫిల్టర్లు స్థాపించి ప్రజలకు మంచినీరు త్రాగించిన మహానుభావుడు. ఈ ప్రాంత ప్రజలు అతనిని ఎన్నటికీ మర్చిపోరు అని ఆయన అన్నారు. తదుపరి సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చేగూరి ఎల్లస్వామి, రేఖల సుదీర్, శంకర్, అజయ్, చెన్నయ్య, వెంకటేష్, నారగొని రాజు, శ్రీకాంత్, బాలక్రిష్ణ, గణేష్, ఉదయ్, బన్నీ, భాను, ప్రశాంత్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో జిట్టా బాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శనివారం ప్రత్యేక తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు భువనగిరి



ముద్దుబిడ్డ స్వర్గీయ జిట్టా బాలకృష్ణారెడ్డి 52 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోనీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బదుగు సత్యనారాయణ, చిలుగూరి సత్తిరెడ్డి, కల్లెం లక్ష్మారెడ్డి, కంకల కిష్టయ్య, నానచర్ల రమేష్, మస్కు నరసింహ ,బొల్లు శ్రీనివాస్, బత్తిని రవీందర్, కంకల శ్రీనివాస్, కొందూరి సుదర్శన్, కొందూరి పాండు తదితరులు పాల్గొన్నారు.

# గోసుల అటల్ బాబును పరామర్శించిన ఇంచార్జి దద్దాల





కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు, (శుభోదయం న్యూస్):కనిగిరి మండలం చీర్లదిన్నె పంచాయతికి చెందిన గోసుల సీతమ్మ గారి కుమారుడు గోసుల అటల్ బాబు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్.ఈ సందర్భంగా ప్రస్తుతం అతని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అట్లా రాంచంద్రయ్య, వెంకటేశ్వర్లు, బైనబోయిన సాయి బాబు,సర్పంచ్ పాశం కొండయ్య, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వెలిగండ్ల మండలం నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, పాడు మండలం నాయకులు గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, తమ్మినేని శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణ సమీపంలోని
## అర్బన్ పార్కును సందర్శించిన మంత్రి కొండా సురేఖ




ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో హనుమాద్రి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్): నర్సాపూర్ పట్టణ సమీపంలోని అర్బన్ పార్కును సందర్శించిన రాష్ట్ర అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి గార్లు..ఈ సందర్భంగా అర్బన్ పార్క్ లో మొక్కను నాటారు. అర్బన్ పార్క్ అంతా పరిశీలించి



వాచ్ టవర్ ను ఎక్కి పరిసరాలను పరిశీలించారు. అర్బన్ పార్కును మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఎకో టూరిజం ఏర్పాటు చేస్తామని అన్నారు అర్బన్ పార్కులు పర్యాటకులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు. నగరానికి అతి సమీపంలోనున్న నర్సాపూర్ అడవులు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ఈ అర్బన్ పార్క్ లో పచ్చని చెట్లు వాచ్ టవర్ గార్డెన్ వంటివి ఏర్పాటు చేయడంతో



పర్యాటకులు సందర్శిస్తూ మంచి వాతావరణం ఆస్వాదిస్తున్నారని ఇది ఎంతో అభినంద నియమని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సుజత, మాజీ జడ్పీటిసి శ్రీనివాస్ గుప్త, మాజీ ఎంపీపీలు,బ్లాక్ అధ్యక్షులు,మండల అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ద్వారా
## పేద ప్రజల ప్రాణాలను కాపాడుతున్నాం! - మంత్రి డోల



టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :- సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మండల పరిధిలోని టీ నాయుడుపాలెం తన క్యాంప్ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే తమ ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా వైద్య విద్య రంగాల్లో ప్రజా సంక్షేమం దృష్ట్యా పెద్దపీట వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత లబ్ధిదారులు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగింది.

# పడమర కట్ట కింద పల్లి నీటి సంఘం
## అధ్యక్షుడిగా తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు ఏకగ్రీవ ఎన్నిక



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం పడమర కట్ట కింద పల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా ఓడిచర్ల వెంకటేశ్వర రెడ్డి పలువురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కే రాధ వారికి డిక్లరేషన్ ఫారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

# సింగరాయకొండ ఆటో డ్రైవర్లకు
## రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించిన ఎస్సై బి మహేంద్ర



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సింగరాయకొండ ఎస్సై బి . మహేంద్ర శనివారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలుపై తీసుకోవాల్సిన జాగ్రత్త గురించి అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా ఆటోలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశముందన్నారు.ఆటోలలో ఓవర్ లోడుతో ప్రయాణికులను ఎక్కించుకుని ప్రయాణం చేయడం, అలాగే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ,కూలీలు ఎక్కువమంది ఒకే ఆటోలో ఎక్కించుకొని వెళ్లకూడదని అలా చెస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి . మహేంద్ర గారు హెచ్చరించారు.

# ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షులు మరియు మెంబర్లు
## మొత్తం 47 సాగునీటి సంఘాలు ఏకగ్రీవం



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):శనివారం కందుకూరు నియోజకవర్గంలో జరిగిన 45 సాగునీటి సంఘాల ఎన్నికల్లో గెలిచిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, టిసి మెంబర్లు ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గ రైతులు, ప్రజలు తన పై, కూటమి ప్రభుత్వం పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు కందుకూరు నియోజకవర్గం లో మైనర్ చెరువులు 35, మీడియం 6 చెరువులు ఎన్నికలు ఏకగ్రీవం కావటం జరిగిందని తెలిపారు..టిడిపి, బిజెపి, జనసేన పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఎన్నికల్లో పోటీ చేయడం జరిగిందన్నారు. కాలువలను, చెరువులను అభివృద్ధి చేసుకుంటూ చివరి ఆయకట్టు వరకు ప్రతి ఎకరాకు నీరందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం గెలవడానికి కృషి చేసిన ప్రతి ఒక్క రైతును అభినందిస్తున్నానని, వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా, ఈ కష్టం రాకుండా జాగ్రత్తగా చూసుకుంటానని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి సాగునీటి సంఘాల అధ్యక్షులుగా మరియు ఉపాధ్యక్షులు, మెంబర్ లుగా గెలుపొందిన వారు ధన్యవాదములు తెలిపారు..

# శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో ఘనంగా దత్త జయంతి
## అద్దాల మందిరం వద్ద పూజలు నిర్వహించిన: రామకోటి రామరాజు



(శుభోదయం న్యూస్ ):దత్తాత్రేయ స్వామి జయంతి సందర్భంగా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో శనివారం నాడు అద్దాల మందిరం వద్ద సీతారాములకు ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి. రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ దత్త అని పలికిన, స్మరించిన వెంటనే సంతుష్టి చెంది అనుగ్రహించే స్వామి దత్తాత్రేయ స్వామి అని అన్నారు. ప్రపంచంలో అన్ని నశిస్తాయి కానీ భక్తి నశించదన్నారు. శాశ్వతమైనది నామం భగవన్నామము ఒకటే అన్నారు.

## కేంద్రం వయనాడ్‌కు రిలీఫ్ ప్యాకేజ్ విడుదల చేయాలి




న్యూఢిల్లీ : గతకొన్నిరోజులుగా జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అదానీ ముడుపుల వ్యవహారంపైనా, మణిపూర్ సంక్షోభంపైనా చర్చ జరగాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేస్తున్నా.. కేంద్ర ప్రభుత్వం చర్చకు పెట్టనివ్వడం లేదు. ఉభయ సభల్ని సజావుగా జరగనివ్వడం లేదు. ఈ నేపథ్యంలోనే నిన్న, ఈరోజు లోకసభలో భారత రాజ్యాంగం 75 వార్షికోత్సవం సందర్భంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సభలో రాజ్యాంగం గురించి పలువురు సభ్యులు ప్రసంగించారు. బహుశా ఈరోజు భారత రాజ్యాంగంపై ప్రధాని మోడీ ప్రసంగించే అవకాశం ఉంది. మరోవైపు శనివారం ఉదయం పార్లమెంటు వెలుపల వయనాడ్ బాధితుల కోసం కేంద్రం రిలీఫ్ ప్యాకేజీని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ, పలువురు ఎంపీలు కలిసి 'జస్టిస్ ఫర్ వయనాడ్' అనే రాసిన బ్యానర్‌ను పట్టుకుని నిరసన తెలిపారు. కాగా, మరోవైపు రాజ్యసభలో ఛైర్మన్ జగదీప్ ధన్‌కర్‌కి, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో సభ సోమవారానికి వాయిదా పడింది. రాజ్యసభలో 16-17 తేదీల్లో భారత రాజ్యాంగంపై చర్చ జరగనుంది.

## రైతుల మార్చ్.. హర్యానాలో 12 గ్రామాల్లో ఇంటర్నెట్ నిలిపివేత



హర్యానా : పంజాబ్, హర్యానా రైతులు పండించిన పంటకు ఎంఎస్‌పి (మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత కొన్నిరోజులుగా ఆందోళనలు చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా శనివారం మధ్యాహ్నం 12 గంటల నుంచి శంభు సరిహద్దుల నుంచి 101 మంది రైతులు ఢిల్లీకి పాదయాత్ర చేపట్టనున్నారు. అయితే ఢిల్లీ రైతుల పాదయాత్ర చేపట్టబోయే కొన్ని గంటల ముందే హర్యానా ప్రభుత్వం ఇంటర్నెట్‌ని నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రైతుల ఆందోళనల రీత్యా గ్రామాల్లో ప్రజాశాంతి నెలకొల్పడం కోసం హర్యానాలోని అంబాలా జిల్లాలో 12 గ్రామాల్లో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది. డిసెంబర్ 17 వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేస్తున్నట్లు హెూం శాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, రైతులు సంఘాలు ఇచ్చిన ఆందోళన పిలుపు మేరకు అంబాలా జిల్లాలో ఆందోళనలు, ఉద్రిక్తత వాతావరణం నెలకొనే అవకాశం ఉంది. ప్రజల ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని హర్యానా అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, సిఐడి, డిప్యూటీ కమిషనర్ అంబాలా జారీ చేసిన ఉత్తర్వులు పేర్కొన్నాయి. రైతుల ఆందోళనల వల్ల ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున అంబాలాలోని దంగ్‌దేహ్రీ, , మనక్‌పూర్, దడియానా, బారి ఘెల్, ఛోటీ ఘెల్, లార్సా, కాలు మజ్రా, దేవి నగర్ (హీరా నగర్, నరేష్ విహార్), సద్దోపూర్, సుల్తాన్‌పూర్, కక్రు గ్రామాల్లో ప్రజాశాంతికి విఘాతం కలిగించకూడదనే ఉద్దేశంతో మొబైల్ ఇంటర్నెట్ సేవల్ని నిలివేస్తున్నట్లు హెూంమంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి సుమితా మిశ్రా తెలిపారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి డిసెంబర్ 17తేదీ రాత్రి 11.59 నిమిషాల వరకు ఈ సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఎంఎస్‌పి చట్టబద్ధమైన హామీపై తమతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. రైతుల ఆందోళన వల్ల ఈ నెలలోనే హర్యానా ప్రభుత్వం 6 నుంచి 9వ తేదీ వరకు ఇంటర్నెట్ సేవల్ని నిలిపివేసింది.

## ఆధార్ ఫ్రీ అప్‌డేట్ - మరోసారి గడువు పెంపు




అమరావతి : ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం ఇచ్చిన గడువు నేటితో ముగియనున్న వేళ భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ గడువును మరోసారి పెంచుతున్నట్లు ఉడారు 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది. 2025 జూన్ 14వ తేదీ వరకు.. అంటే ఏకంగా ఆరు నెలలు గడువు పెంచింది. దీంతో ఆధార్ కార్డులో చిరునామా మార్పులు చేసుకోవాలనుకొనేవారు వెంటనే ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. యూఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికోసం ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి. ఉచిత సేవలు 'మై ఆధార్' పోర్టల్ ద్వారా మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి మార్పులు చేర్పులు చేసుకోవచ్చు. ఉచితం గడువు ముగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ.50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

## గ్రూప్ 2 ఫలితాలను వేగంగా ఇస్తాం : టీజీపీఎస్సీ ఛైర్మన్




తెలంగాణ : ఈసారి గ్రూప్ 2 ఫలితాలను వేగంగా ఇస్తాం అని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. శనివారం ఉదయం నాంపల్లి టీజీపీఎస్సీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆదివారం, సోమవారం జరగనున్న గ్రూప్ 2 పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పది రోజులుగా అన్ని అంశాలను సమీక్షించామని తెలిపారు. పరీక్షలు సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతాయని, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై నమ్మకముంచి పరీక్షలు రాయాలని కోరారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దు అని చెప్పారు. మెరిట్ ఉంటే మిమ్మల్ని ఎవరూ ఆపలేరు అని అన్నారు. 5.51 లక్షల మందికి పైగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరికీ బయోమెట్రిక్ తప్పనిసరి అని అన్నారు. ప్రశ్నా పత్రాలకు సంబంధించి 58 స్టోరేజ్ పాయింట్లు పెట్టామన్నారు. అభ్యర్థికి తప్ప ప్రశ్నాపత్రం ఎవరికీ తెలిసే అవకాశం లేదు అని స్పష్టం చేశారు. 2015లో గ్రూప్ 2 నోటిఫికేషన్ అమలుకు చాలా సమయం తీసుకున్నారని అన్నారు. ఈ సారి వేగంగా ఫలితాలు ఇస్తాం అని బుర్రా వెంకటేశం చెప్పారు.

## ఎల్‌కే అద్వానీకి అస్వస్థత

ఢిల్లీ: బీజేపీ సీనియర్ నేత ఎల్‌కే అద్వానీ ఆరోగ్యం క్షీణించింది. ఆయన ఢిల్లీలోని అపోలో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అపోలో వర్గాలు తెలిపాయి. త్వరలో మెడికల్ బులెటిన్ విడుదల కానుంది. 97 ఏళ్ల అద్వానీ చాలా కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. గత 4-5 నెలల్లో ఆయన నాలుగోసారి ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు ఆగస్టు నెలలో ఆయన ఆసుపత్రిలో చేరారు. జూలై 3న ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేరారు. అంతకుముందు జూన్ 26న ఆయన ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. అతన్ని న్యూరాలజీ విభాగం అబ్జర్వేషన్‌లో ఉంచారు. మరుసటి రోజు అతనికి చిన్న సర్జరీ జరిగింది. కొంత సమయం తర్వాత డిశ్చార్జి అయ్యారు. ఎల్‌కే అద్వానీ గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇన్నిరోజులు తన ఇంట్లోనే ఉంటూ ఏ పబ్లిక్ ఈవెంట్ లో పాల్గొనకుండా ఉండడానికి కారణం ఇదే.

# జాతికి గర్వకారణం



పది, పన్నెండేళ్ళుగా కంటున్న కలను నెరవేరిన తరుణం ఇది. చిన్నప్పుడు ఆడడం మొదలుపెడు తూనే మనసులో నాటిన లక్ష్యాన్ని సాధించిన చేరుకున్న దిగ్విజయ క్షణాలివి. అత్యంత పిన్నవయ స్కుడైన ప్రపంచ చదరంగ ఛాంపియన్‌గా నిలవడంతో పద్ధెనిమిదేళ్ళ దొమ్మరాజు గుకేశ్‌కు చిర కాలపు స్వప్నం సాకారమైంది. చరిత్రలో నిన్నటి వరకు గుకేశ్ కేవలం పిన్నవయస్కుడైన మూడో గ్రాండ్ మాస్టర్. కానీ, సింగపూర్‌లో జరుగుతున్న ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్‌లో గురువారం సాయంకాలపు విజయంతో ఈ టీనేజ్ కుర్రాడు చదరంగ చరిత్రలో కొత్త అధ్యాయం రచించాడు. సుదీర్ఘ కాలం తరువాత మనవాడు ఒకడు ఇలా భారత ఘనవారసత్వ సంప్రదాయ ప్రాచీనక్రీడ చదరంగంలో జగజ్జేతగా నిలిచి, జాతికి గర్వకారణమయ్యాడు. చైనాకు చెందిన ప్రస్తుత ఛాంపియన్ డింగ్ లిరెన్‌పై చిరస్మరణీయ విజయంతో, అంచనాల్ని అధిగమించి, కాస్పరోవ్, మ్యాగ్నస్ కార్ల్‌సెన్ సరసన తన పేరు లిఖించాడు. గతంలో కాస్పరోవ్ పేరిట ఉన్న అత్యంత పిన్నవయస్కుడైన ప్రపంచ ఛాంపియన్ రికార్డును బద్దలుకొట్టాడు. ఇది ప్రతి భారతీయుడి హృదయం ఉప్పొంగే క్షణం. మన చదరంగ క్రీడాలోకంలోనే కాదు... క్రీడాకారులందరిలోనూ ఉత్సాహం ఉరకలెత్తించే సందర్భం. నిజానికి, ఈ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కొన్నిసార్లు గుకేశ్ తడబడకపోలేదు. మొత్తం 14 గేమ్‌ల ఈ ఛాంపియన్‌షిప్‌లో గుకేశ్ ప్రస్థానం అతని పట్టుదల, వ్యూహచతురతకు నిదర్శనం. మొదట్లో తడబడి, ఓపెనింగ్ రౌండ్‌లో ఓటమి పాలయ్యాడు. కానీ, కుంగిపోకుండా రెట్టించిన ఉత్సాహంతో విజృంభించాడు. విమర్శలను విజయసోపానాలుగా మలుచుకున్నాడు. పట్టువదలని విక్రమార్కు డిలా ఆటలో పైచేయి సాధించాడు. మొదటి నుంచి గుకేశ్ బృందం వేసుకున్న వ్యూహం ఒకటే. గుకేశ్ తన లాగా తాను ఆడాలి. అంతే! పక్కా ప్రణాళికతో ఈ యువ ఆటగాడు, అతని క్రీడాశిక్షకుడు, మిగతా బృందం పడ్డ శ్రమ ఫలించింది. కొన్నిసార్లు ఆట ఆరంభపుటెత్తులను ఆఖరి నిమిషంలో నిర్ణయిస్తే, మరికొన్నిసార్లు వాటి మీద వారాల తరబడి కసరత్తు చేస్తూ వచ్చారు. ఆ సాధన ఉపకరించింది. డింగ్‌తో ప్రతి గేమ్‌లోనూ తన ఓపెనింగ్స్ ద్వారా ప్రత్యర్థిని గుకేశ్ ఆశ్చర్యపరిచాడు. 14 గేమ్‌ల మ్యాచ్‌లో 13 గేమ్‌లు ముగిసినా, చెరి రెండు విజయాలతో టై నెలకొంది. ఆ పరిస్థితుల్లో గురువారం నాటి 14వ గేమ్ ఒక దశలో డ్రా దిశగా వెళుతున్నట్టు అనిపించినా, ప్రస్తుత ఛాంపియన్ డింగ్ లిరెన్ అనూహ్యంగా దిద్దుకోలేని తప్పు చేశాడు. అందివచ్చిన అవకాశాన్ని ఒడిసిపట్టుకొని, గుకేశ్ తన ప్రత్యర్థి ఆట కట్టించాడు. 2.5 మిలియన్ డాలర్ల బహుమతి నిధిలో సింహభాగాన్నిసంపాదించాడు. గతంలో ప్రపంచ ఛాంపియన్‌షిప్ సాధించిన విశ్వనాథన్ ఆనందన్ తర్వాత మళ్ళీ ఆ ఘనత సాధించిన రెండో భారతీయుడు అయ్యాడు. ఎప్పుడూ గంభీరంగా కనిపించే ఈ చెన్నై చిన్నోడు ఈ విజయంతో ఒక్కసారిగా భావోద్వేగానికి గురై కన్నీరు పెట్టిన క్షణాలు, బయటకు వస్తూనే తండ్రిని గాఢంగా హత్తుకొని మాటల కందని భావా లను మనసుతో పంచుకున్న దృశ్యాలు ఇప్పుడిప్పుడే ఎవరికీ మరపునకు రావు. గుకేశ్ ఇప్పుడు చద రంగ ప్రపంచానికి సరికొత్త రారాజు. లెక్కల్లో చూస్తే, ప్రపంచ చదరంగానికి 18వ చక్రవర్తి. చదరంగంలో గుకేశ్ ప్రస్థానం ఇప్పుడొక పూర్తి ఆవృత్తం పూర్తి చేసుకుందనుకోవచ్చు. 2013లో 7 ఏళ్ళ గుకేశ్ చెన్నైలో ప్రేక్షకుల మధ్య కూర్చొని, విశ్వనాథన్ ఆనంద్‌కూ, మ్యాగ్నస్ కార్ల్‌సెన్‌కూ మధ్య జరిగిన ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ చూశాడు. ఆ మ్యాచ్‌లో గెలిచిన కార్ల్‌సెన్ అప్పటి నుంచి గత ఏడాది వరకు ప్రపంచ ఛాంపియన్‌గా పట్టు కొనసాగించారు. నిరుడు డింగ్ ఆ పట్టం గెలిచారు. చిన్న నాటి నుంచి అలా సౌండ్‌ప్రూఫ్ గ్లాస్ బూత్‌లో కూర్చొని, ఆటలో గెలవాలని కలలు గన్న గుకేశ్ ఎట్టకే లకు ఆ స్వప్నాన్ని నిజం చేసుకున్నాడు. అయితే, ఇంత త్వరగా తన ఆకాంక్ష నెరవేరుతుందని అతనూ ఊహించలేదు. కార్ల్‌సెన్ నంబర్ 1 ర్యాంకులో ఉన్న నేపథ్యంలో ఇప్పటికీ తాను ప్రపంచ అత్యుత్తమ ఆటగాణ్ణి కాదని వినయం ప్రదర్శిస్తున్నాడు. ఏదో ఒక రోజున కార్ల్‌సెన్‌లా చెస్ ప్రపంచాన్ని ఏలాలని తమిళనాట పెరిగిన ఈ తెలుగు మూలాల టీనేజ్ కుర్రాడు ఆశిస్తున్నాడు. గతంలో 22 ఏళ్ళ వయసుకే గ్యారీ కాస్పరోవ్ ప్రపంచ ఛాంపియన్ టైటిల్ సాధించారు. అప్పట్లో ఆయన అనటోలీ కార్పోవ్‌ను ఓడించి, ఆ టైటిల్ సాధించి, అతి పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించారు. కేవలం పన్నెండేళ్ళ ఏడు నెలల వయసుకే గ్రాండ్ మాస్టరైన గుకేశ్ ఇప్పుడు 18వ ఏట ఆ ఘనత సాధించడం ఎలా చూసినా విశేషమే. గుకేశ్ బాటలోనే మన దేశ కీర్తిపతాకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళగల సత్తా ఉన్న ప్రతిభావంతులైన చెస్ క్రీడాకారులు ఇంకా చాలామంది ఉన్నారు. ఇటీవల బుడాపెస్ట్‌లో జరిగిన ఒలింపియాడ్‌లో ఓపెన్ గోల్డ్, ఉమెన్స్ గోల్డ్... రెంటినీ భారత చదరంగ జట్లు విజయవంతంగా గెలిచాయి. ప్రస్తుతం దాదాపు 85 మందికి పైగా గ్రాండ్ మాస్టర్లు భారత్‌లో ఉన్నారనేది ఆశ్చర్యపరిచే గణాంకం. పైగా, వారిలో చాలామంది ఇప్పటికీ డ్రైవింగ్ లైసెన్స్ కూడా రానంతటి పిన్న వయస్కులు. అంటే ఈ విశ్వక్రీడలో భారత్‌కు ఎంతటి బంగారు భవిష్యత్తు ఉందో అర్థం చేసుకోవచ్చు. రాగల రోజుల్లో ప్రజ్ఞానంద లాంటి పలువురు ప్రపంచ ఛాంపియన్లుగా ఎదగగల సత్తా పుష్కలంగా ఉన్నవారు. అయిదుసార్లు ప్రపంచ ఛాంపియన్ అయిన విశ్వనాథన్ ఆనంద్ శిష్యరికంలో ఈ స్థాయికి ఎదిగిన గుకేశ్ ఇప్పుడు అలాంటి ఎందరికో సరికొత్త ప్రేరణ. సుదీర్ఘ క్రీడా జీవితం ముందున్న ఈ టీనేజర్ భవిష్యత్ ప్రయాణంలో ఈ కొత్త ప్రపంచ కిరీటం ఓ మైలురాయి మాత్రమే. రానున్న రోజుల్లో ఇలాంటివి అనేకం కైవసం చేసుకొని, మరింత మంది గుకేశ్‌ల రూపకల్పనకు ఈ కుర్రాడు స్ఫూర్తి కిరణంగా భాసించడం ఖాయం.

# ప్రశ్నకు రక్షణేది...



పార్లమెంటు కేవలం రాజకీయ వైషమ్యాలకు వేదికగా మారుతోందా? అధికార పక్షమే అందుకు పూనుకుంటోందా? నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన సభాపతులు అందుకు వంతపాడు తున్నారా? ప్రస్తుత శీతకాల సమావేశాలు దీనికి అవుననే సమాధానమిస్తున్నాయా? ఇదే గనుక నిజమైతే అది ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడం మాట అటుంచి క్షీణింపజేస్తుంది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రభుత్వ విధా నాలను ప్రశ్నించడం, సమస్యలపై చర్చకు పట్టుబట్టడం ప్రతిపక్షాల విధి. అందుకోసం అవసరమైతే సభను స్తంభింపచేయడం వారి హక్కు. దాన్ని గౌరవించి ప్రశ్నకు సమాధానం చెప్పడం, చర్చకు అవకాశమివ్వడం ప్రభుత్వ బాధ్యత. ఈ ప్రక్రియ సజావుగా సాగేలా సభను నిర్వహించడం సభాపతుల కర్తవ్యం. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇందుకు భిన్నం. సభలో సవాళ్లు ఎదురైన ప్రతీ సందర్భంలో దాటవేత ధోరణే అవలంబిస్తోంది. ఏకపక్షంగా వ్యవహరిస్తోంది. ఇందుకు వంతపాడుతున్నారా అన్నట్టుగా సభాధ్యక్షులు సైతం నిత్యం సభను వాయిదాల పర్వం తొక్కించడం పార్లమెంటులో పరిపాటిగా మారింది. ఫలితంగా అదానీ అవినీతి, సంభాల్ హింస, మణిపూర్ అల్లర్లతో పాటు ప్రజలెదుర్కొంటున్న సమస్యలనేకం చర్చకు రాకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో భారత పార్లమెంటరీ ప్రజాస్వామ్య చరిత్రలోనే తొలిసారిగా రాజ్యసభ అధ్యక్షుడిపై అవిశ్వాస తీర్మానం నమోదుకావడం ఈసమస్య తీవ్రతను ఎత్తిచూపుతోంది. దేశ ఉపాధ్యక్షుడు కూడా అయిన రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖర్‌ను పదవి నుండి తొలగించాలని కోరుతూ ప్రతిపక్ష పార్లమెంటు సభ్యులు తీర్మానం కోసం నోటీసు ఇవ్వడం అత్యంత చర్చనీయాంశంగా మారింది. సభా నియమాలకు సంబంధించిన పలు సాంకేతిక కారణాల రిత్యా ఈ తీర్మానం ఓటింగ్‌ను ఎదుర్కొనే అవకాశం లేదు. ఒక వేళ ఉన్నా అది ఓడిపోవచ్చు. కానీ భారత పార్లమెంటులో ఒక అత్యున్నత స్థానంలో ఉన్న రాజ్యసభ ఛైర్మెన్ సభ్యుల విశ్వాసం కోల్పోవడం, అవిశ్వాసానికి గురికావడం దేనికి సూచిక ఛైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ వైఖరి, పాలకపక్షానికి అనుకూలమైన బహిరంగ ప్రవర్తన అతని పక్షపాతానికి నిదర్శనంగా ప్రతిపక్షాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా సభలో ప్రతిపక్ష సభ్యుల ప్రసంగాలకు అధికారపక్షం వారు అడ్డుపడుతుంటారు. కానీ రాజ్యసభలో ఆ పని సభాధ్యక్ష స్థానం నుండి దన్‌ఖరే చేయడం, తన హుందాతనాన్ని విస్మరించి సభ్యులపై వ్యక్తిగతమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు దిగుతూ కించపరచ డం పార్లమెంట్ ప్రత్యక్ష ప్రసారాలు చూసే వీక్షకులందరికీ తెలిసిన సంగతే. ఇది పదేపదే పునరావృతమవుతూ చివరికి సభకు అధ్యక్షస్థానమే ఆటంకంగా మారడం ప్రతిపక్షాల ఈ తీవ్రచర్యకు దారితీసింది. పార్లమెంటుకు సభానాయకుడు, ప్రతిపక్షనేత ఇద్దరూ రెండు కళ్లలాంటి వారు. అది విస్మరించి..సభలో ప్రతిపక్షనాయకునికి మాట్లాడే అవకాశం కాదుకదా, కనీస ప్రాధాన్యతనివ్వకపోవడం, సభలో ప్రభుత్వ అభిప్రాయాలను బహిరంగంగా సమర్థించడం, ప్రభుత్వ చర్యలనూ విధానాలను నేరుగా పొగుడుతూ ప్రతిపక్షాలపై తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడటం వంటివి కూడా వారు అవిశ్వాసానికి కారణాలుగా చూపు తున్నారు. తామకు తరచూ సభనుండి వాకౌట్ చేయక తప్పని పరిస్థితులు సృష్టిస్తున్నారని విమర్శిస్తున్నారు. అధికార బీజేపీ సైతం నిత్యం ప్రతిపక్షాల గొంతునొక్కేందుకు, ప్రభుత్వంపై విమర్శలను దేశ వ్యతిరేక చర్యలుగా చిత్రీకరించేందుకు, పార్లమెంటులో వారి అవకాశాలను, హక్కులను పూర్తిగా కుదించేందుకు బాహటంగానే ప్రయత్నిస్తున్న నేపథ్యంలో.. ఇదంతా యాదృచ్ఛికమని అనుకోలేం. కారణాలేమైనప్పటికీ రాజకీయ రహితమైన ఉన్నత స్థానాలకు ఎన్నుకోబడినవారు అందుకు భిన్నంగా వ్యవహరించి అవిశ్వాసానికి గురికావడం ప్రజాస్వామ్యానికి క్షేమం కాదు. సభా సంప్రదాయాలకు సంరక్షకునిగా, సభ్యుల హక్కులకు రక్షకునిగా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాల్సిన ఛైర్మన్ ఇలా "పాలకపక్షానికి అధికార ప్రతినిధి"గా విమర్శలకు గురికావడం సరికాదు. "ప్రతిపక్షం ప్రజాస్వామ్యానికి రక్షణ దుర్గం" అన్న భారత అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు రాజకీయ పక్షాలకే కాదు, దేశ ఉపాధ్యక్షుల వారికీ గమనంలో ఉండాలి. స్వేచ్ఛగా తన అభిప్రాయాన్ని చెప్పేందుకు ప్రతిపక్షానికి అవకాశమివ్వాలి. సభలో ప్రభుత్వ ప్రతిపక్షాల మధ్య చర్చలు వైషమ్యాలకూ శత్రుత్వానికీ దారితీసినప్పుడు.. ఛైర్మెన్ మధ్యవర్తిత్వం వహించి సభను సజావుగా ముందుకు నడిపించాలి. ఇది ఆయన తటస్థంగా, నిష్పక్షపాతంగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవు తుంది. కానీ ఇందుకు భిన్నంగా రాజ్యసభ సజావుగా సాగడానికి ఛైర్మెనే అతిపెద్ద అంతరాయంగా విమర్శలపాలు కాకూడదు. కనుక ఇప్పటికైనా ఫిర్యాదుల యోగ్యతతో సంబంధం లేకుండా, సంస్థాగత సమగ్రత కోసం తాను రాజకీయ పోరాటానికి అతీతంగా ఉన్నానని తన విమర్శకులకు ఛైర్మెన్ భరోసానివ్వాలి.

# మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పు



కర్బన ఉద్గారాలు.. ఎన్నో అనర్థాలకు హేతువుగా నిలిచిన వీటి మాట వింటే చాలు వెన్నులో వణుకు పుట్టే పరిస్థితి ఏర్పడింది. భూతాపం పెరిగిపోవడానికి, వరదలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించడానికి ప్రధాన కారణం వాతావరణంలోకి వెలువడుతున్న ఈ కర్బన ఉద్గారాలే. మానవ చర్యల కారణంగా కర్బన ఉద్గారాలు విపరీతంగా వెలువడుతూ వాతావరణ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయి. అడవుల నరికివేత, గనుల తవ్వకం, బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు, ఉక్కు, సిమెంట్ కర్మాగారాలు, వంటచెరకు వినియోగం.. ఇవన్నీ కర్బన ఉద్గారాలు పెరగడానికి కారణమవుతున్నాయి. ఈ కర్బన ఉద్గారాల కారణంగా భూమి పొడిబారుతోందంటూ వెలువడిన ఓ తాజా అధ్యయనం.. మానవాళికి పొంచి ఉన్న పెనుముప్పును కళ్లకు కడుతోంది. సౌదీ అరేబియాలోని రియాద్‌లో రెండు రోజుల క్రితం ఎడారీకరణ నిరోధానికి తీసుకోవలసిన చర్యలపై జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సు (యుఎన్ సిసిడి) ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేసింది. గత 30 ఏళ్లలో 77 శాతం భూమి పొడి వాతావరణ పరిస్థితులను ఎదుర్కొందని, భూగోళంపై పొడి నేలల సంఖ్య 43 లక్షల చదరపు కిలోమీటర్లు పెరిగిందని ఆ నివేదిక స్పష్టం చేసింది. ఇది మొత్తం భూభాగంలో 40 శాతం పైమాటే. కర్బన ఉద్గారాల విడుదలను అరికట్టకపోతే పెద్దయెత్తున భూములు పొడిబారిపోతాయంటూ హెచ్చరించింది. ఆసియా, మధ్య ఆసియా, పశ్చిమ అమెరికా, బ్రెజిల్, యూరప్‌లోని ప్రాంతాలకు ఎడారీకరణ ముప్పు పొంచి ఉందంటూ చేసిన హెచ్చరిక కలవరం కలిగించేదే. కర్బన ఉద్గారాల కారణంగా పొడిబారి, ఎడారీకరణకు గురవుతున్న నేలల్లో నివసించే వారి సంఖ్య ఇప్పటికే 230 కోట్లకు చేరుకుంది. పరిస్థితులు ఇలాగే కొనసాగితే 2100 నాటికి బాధిత జనాభా సంఖ్య 500 కోట్లకు చేరుకునే ప్రమాదం లేకపోలేదు. ఇప్పటికే దక్షిణ సూడాన్, టాంజానియా దేశాలు పొడిబారిన నేలల వల్ల తలెత్తే దుష్పరిణామాలకు లోనవుతున్నాయి. కరవుకు గురైన ప్రాంతాలలో వర్షం పడితే అక్కడి నేలలు మళ్లీ సారవంతం కావచ్చు. కానీ పొడి వాతావరణం భూములను కబళిస్తే అవి సాధారణ స్థితికి వచ్చే అవకాశం లేదని సదరు సదస్సు హెచ్చరించిన నేపథ్యంలో కర్బన ఉద్గారాల విడుదలకు ప్రపంచ దేశాలు తక్షణమే నడుం బిగించవలసి ఉంది. కర్బన ఉద్గారాలను తగ్గించడం ద్వారా భూతాపాన్ని 1.5 డిగ్రీల సెల్సియస్ కే పరిమితం చేయాలని ప్రపంచ దేశాలు చాలా ఏళ్ల క్రితమే పారిస్ ఒప్పందం ద్వారా ప్రతినబూనాయి.

కానీ ఈ లక్ష్యసాధన దిశగా చేస్తున్న కృషి మాత్రం అంతంతమాత్రంగానే ఉంది. ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఈ శతాబ్దాంతానికి భూతాపం 3.1 డిగ్రీల సెల్సియస్ మేరకు పెరిగే ప్రమాదం గోచరిస్తోంది. కర్బన కాలుష్యం పెచ్చుమీరడానికి ధనిక దేశాలే కారణం. వీటిలో చైనా, అమెరికా, ఇండియా మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. ఇండియా విషయానికొస్తే, శిలాజ ఇంధనాల ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కారణంగా 48 శాతం మేరకు కర్బన ఉద్గారాలు వాతావరణంలోకి విడుదలవుతున్నాయి. దీనికి పరిష్కారం సౌర, పవన విద్యుత్ వైపు మొగ్గు చూపడమే. మన దేశం ఈ దిశగా ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తోంది. మరో ఆరేళ్లలో కర్బన ఉద్గారాలను 45 మేరకు తగ్గించుకోవడం, శిలాజేతర ఇంధన వనరుల నుంచి 50 శాతం విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అందిపుచ్చుకోవడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వాతావరణ కాలుష్యం పెచ్చుమీరుతున్న నేపథ్యంలో ప్రభుత్వాలు శాస్త్రవేత్తల సహకారంతో ముందడుగు వేయవలసిన అవసరం ఉంది. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని అరికట్టేందుకు జీవ ఇంధనాలవైపు దృష్టి సారించడం మన ముందున్న ఓ పరిష్కార మార్గం. ఇంధన వినియోగంలో హైడ్రోజన్ వాటా పెంచడం మరో పరిష్కారం. అలాగే గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, భూగర్భంలో నిక్షిప్తం చేసేందుకు శాస్త్రవేత్తలు పేర్కొంటున్న 'కార్బన్ కాప్చర్, స్టోరేజీ' పరిజ్ఞానాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలించాలి. ఎడారీకరణతో తలెత్తే అనర్థాలను ఐక్యరాజ్య సమితి సదస్సు విస్పష్టంగా చెప్పిన నేపథ్యంలో ప్రపంచ దేశాలు ఇకనైనా కళ్లు తెరవాలి. పారిస్ ఒప్పందం మాదిరిగా ఏమీ పట్టనట్లు కూర్చుంటే భావి తరాలవారి భవిష్యత్తును కాలరాసినవాళ్లమే అవుతాం.

## ఢిల్లీలో తగ్గిన ఉష్ణోగ్రతలు



ఢిల్లీ: శనివారం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత సాధారణం కంటే 8 డిగ్రీల సెల్సియస్ వద్ద స్థిరపడిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. గురువారం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.5డీ సెల్సియస్‌కు పడిపోవడంతో ఈ శీతాకాలంలో కనిష్ట ఉష్ణోగ్రతను నమోదు చేసింది. ఇదిలా ఉండగా, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) ప్రకారం, ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 'పూర్ కేటగిరీ'లో కొనసాగింది. సిపిసిబి ప్రకారం, ఢిల్లీలో శనివారం ఉదయం 7 గంటలకు ఎక్యూఐ 212గా ఉంది. ఢిల్లీలోని అలీపూర్, ఆనంద్ విహార్, బవానా మరియు చాందినీ చౌక్‌లలో ఎక్యూఐ వరుసగా 205, 249, 278 మరియు 168గా నమోదైంది. ద్వారకలో సెక్షన్ 8 ఎక్యూఐ 212, నెహ్రూ నగర్‌లో 247, ఐజిఐ ఎయిర్‌పోర్ట్ (టి3) 247, రోహిణి 253, పూసా 242, ముండ్కా 264 వద్ద నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రత 23డీ సెల్సియస్ వద్ద స్థిరపడే అవకాశం ఉందని వాతావరణ కార్యాలయం పేర్కొంది.

## రాజ్యసభలో చైర్మన్ వర్సెస్ ప్రతిపక్షనేత



న్యూఢిల్లీ: రాజ్యసభలో శుక్రవారం చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్, ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే మధ్య మాటల యుద్ధం సాగింది. అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. వాయిదా తీర్మానాలను స్వీకరించాలని ప్రతిపక్షాలు కోరాయి. ఆ సమయంలో చైర్‌లో ఉన్న ధన్‌ఖర్ మాట్లాడుతూ.. గడిచిన 30 ఏళ్లలో ఎన్ని సార్లు రూల్ 267 వాడారో తనకు తెలుసు అన్నారు. మీ విజ్ఞతకే ఈ విషయాన్ని వదిలి వేస్తున్నట్లు చెప్పారు. రికార్డు స్థాయిలో రూల్ 267 కింద వాయిదా తీర్మానాలను ఇచ్చినట్లు ధన్‌ఖర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాలు పట్టుపట్టడంతో.. చైర్మన్ ధన్‌ఖర్ సీరియస్ అయ్యారు. నేను రైతు బిడ్డను, నేను ఎటువంటి బలహీనతను ప్రదర్శించబోనని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణాలిస్తాను, ఓ రైతు బిడ్డ ఎలా ఈ స్థానంలో కూర్చున్నారన్న విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. మీ వెకిలి చేష్టలు అందరికీ తెలుసు అని, నేను చాలా ఓపిక పట్టాను, కానీ నేటి రైతు కేవలం పంటపొలాలకే పరిమితం కాదు అని అన్నారు. రూల్స్‌ను చదువుకోవాలని, ఒకవేళ మోషన్ మూవ్ చేస్తే అది 14 రోజులు పడుతుందన్నారు. మీరు టైం తీసుకుని వచ్చి చర్చించండి, లేదంటే నేనే మీవద్దకు వచ్చి చర్చిస్తానన్నారు. ఆ సమయంలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ మీ రైతు బిడ్డ అయితే, నేను ఓ రైతుకూలీ కుమారుడిని అని అన్నారు. రైతు బిడ్డను అవమానిస్తున్నట్లు మీరు ఆరోపిస్తున్నారని, కానీ నేను ఓ కూలీ బిడ్డను అని మీకు చెబుతున్నాని ఖర్గే అన్నారు. మీరు చేసే ప్రశంసలు వినడానికి మేం సభకు రాలేదని ఖర్గే పేర్కొన్నారు. మీరు ఎటువంటి ప్రశంసలు వినాలనుకుంటున్నారో తనకు తెలుసు అని ధన్‌ఖర్ కౌంటర్ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీ వ్యవహరిస్తున్న తీరు తనను వ్యక్తిగతంగా బాధకు గురిచేస్తోందని అన్నారు. తనకు వ్యతిరేకంగా తీర్మానం తీసుకురావడం తప్పు కాదు అని, కానీ రాజ్యాంగ వ్యతిరేకంగా ఆ ప్రక్రియ సాగుతోందని అన్నారు. ప్రతి రోజు చైర్మన్‌పై ఫిర్యాదులు చేస్తున్నారన్నారు. తన ఛాంబర్‌కు వచ్చి మాట్లాడాలని, అధికార, ప్రతిపక్ష నేతలతో చర్చకు సిద్ధంగా ఉన్నట్లు ధన్‌ఖర్ తెలిపారు. ఆ సమయంలో ఖర్గే మాట్లాడుతూ.. చైర్మన్ తనను గౌరవించడం లేదని, అలాంటప్పుడు మిమ్మల్ని ఎలా గౌరవిస్తానని, మీరు నన్ను అవమానిస్తున్నారని అన్నారు. ఆందోళన కొనసాగడడంతో.. సభ సోమవారానికి వాయిదా పడింది.

## ఇమ్రాన్ దంపతులపై కొత్త తోషఖానా కేసు

### జైలులోనే విచారణ



ఇస్లామాబాద్: కొత్త తోషాఖానా కేసులో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య బుష్రా బీబీపై కోర్టు అభియోగాలను మోపింది. ఇమ్రాన్ ఖాన్ పై కత్తిగట్టిన పాక్ ప్రభుత్వం ఆయనను శాశ్వతంగా జైలులో ఉంచేందుకు ఒక కేసు తరువాత మరో కేసు బనాయిస్తున్నది. ఇమ్రాన్ దంపతులపై దాఖలైన తోషఖానా కేసుల పరంపరలో ఇది మూడవది. మొత్తంగా బనాయించిన కేసుల్లో ఏడవది. గత సంవత్సరం మే9న నిరసనల సందర్భంగా ఆర్మీ జనరల్ హెడ్ క్వార్టర్స్‌పై దాడికి సంబంధించి పిటిఐ వ్యవస్థాపకుడు, ఇతర పార్టీ నాయకులపై అభియోగాలు మోపిన వారం రోజులకే ఈ కొత్త తోషఖానా కేసును తెరపైకి తెచ్చారు. గత ఏడాది ఆగస్టు5న ఇమ్రాన్‌ను అరెస్టు చేసినప్పటి నుండి ఆయనను జైలు నుంచి ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు రానీయరాదన్న దాంతో వరుస కేసులు పెట్టారు. ఆర్మీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసులో ఇస్లామాబాద్ హైకోర్టు బెయిలు మంజూరు చేసినప్పటికీ ఇతర కేసుల్లో శిక్ష పడి అడియాలా జైలులోనే ఆయన ఉండాల్సి వచ్చింది. ఖరీదైన ఆభరణాలను అతి తక్కువ రేటుకు కొనుగోలు చేయడం ద్వారా అవినీతికి పాల్పడ్డారని ఇమ్రాన్‌పై మోపిన తాజా అభియోగం. ఈ కేసులో విచారణను ఇమ్రాన్ ఉంటున్న అడియాల జైలులోనే ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి షారూఖ్ అర్జుమండ్ గురువారం నిర్వహించారు. ఈ కేసులో వాదనలు వినిపించేందుకు ప్రస్తుతం బెయిలుపై ఉన్న ఇమ్రాన్ భార్య బుష్రా బీబీ తన న్యాయవాదితో కలసి హాజరయ్యారు. ప్రభుత్వం మోపిన తాజా అభియోగాలను ఇమ్రాన్, బుష్రా ఇరువురూ తోసిపుచ్చారు. దీనిపై వాంగ్మూలాలను నమోదు చేసేందుకు ఈ నెల 18న కోర్టుకు రావాల్సిందిగా సాక్షులకు కోర్టు సమన్లు జారీ చేసింది. ఇంతకుముందు 2023 మే10న మొదటి తోషఖానా కేసు ఆయనపై నమోదయింది. రెండవ తోషఖానా కేసు జనవరిలో నమోదయింది. ఫిబ్రవరిలో 19 కోట్ల పౌండ్ల అవినీతికి సంబంధించి మరో కేసు నమోదయింది. ఇటీవల సైనిక హెడ్ క్వార్టర్‌పై దాడి కేసు బనాయించారు. ఇమ్రాన్‌పై ఇంతకుముందు నమోదయిన రెండు తోషఖానా కేసులూ సస్పెండయ్యాయి. . కొత్త తోష్‌ఖానా కేసు కూడా అంతిమ దశకు చేరుకుంది. ఇమ్రాన్ దంపతులిరువురూ అకౌంటబులిటీ కోర్టు ఎదుట ఈ వారం తమ వాదనలు వినిపించనున్నారు. ఇమ్రాన్ తరపు న్యాయవాది గత నెలలో విచారణ సందర్భంగా ఈ ఆరోపణలను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. తోషఖానా పాలసీకి అనుగుణంగానే కానుకలను స్వీకరించారని అన్నారు. జులై 13న ఇద్దత్ కేసులో నిర్దోషులుగా వీరు బయటపడిన మరుసటి రోజే కొత్త తోషఖానా కేసు కింద వారిని తిరిగి జైలులో పెట్టారు

## తక్షణ కాల్పుల విరమణ : ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్



న్యూయార్క్ : గాజాలో తక్షణమే కాల్పుల విరమణ పాటించాలని ఐరాస జనరల్ అసెంబ్లీ డిమాండ్ చేసింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో బుధవారం ప్రవేశపెట్టగా మొత్తం 193 సభ్యులకుగాను 158 మంది దీనికి మద్దతు తెలిపారు. తొమ్మిది మంది వ్యతిరేకించగా, 13 మంది ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు.

# దేశంపై పాశ్చాత్య నమూనాలు




తమ 80వ వార్షికోత్సవం సందర్భంగా ప్రపంచ బ్యాంకు, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ (ఐఎంఎఫ్) వలస వారసత్వాలు సంస్కరణలు, రాడికల్ పునర్నిర్మాణం కోసం మరోసారి ఇటీవల పిలుపునిచ్చాయి. గ్లోబల్ సౌత్ / ప్రపంచంలోని అత్యధిక దేశాలలోని పౌరసమాజ సంస్థల నుండి వాటికి వ్యతిరేకంగా నిరసనల నేపథ్యంలో ఈ పిలుపునిచ్చాయి. వీటి కారణంగానే గ్లోబల్ సౌత్‌లో ఎక్కువ భాగం నేడు అప్పులలో కూరుకుపోయామనే భావన బలపడుతుంది. ఈ సంస్థలలో 'స్పష్టంగా' సమస్యాత్మక నాయకత్వం ఉంది. అవి ఎల్లప్పుడూ అమెరికా, ఐరోపా దేశాల ప్రయోజనాల పట్లనే దృష్టి సారిస్తున్నాయి. 1949లో, అమెరికా అధ్యక్షుడు హ్యారీ ట్రూమాన్ తన 'పాయింట్ ఫోర్' ప్రసంగంలో, అమెరికా కేంద్రీకృత ప్రపంచం వైపు చరిత్ర గమనాన్ని రూపొందించిన 'అభివృద్ధి' గురించిన ప్రభావవంతమైన దృష్టిని ప్రవేశపెట్టారు. ట్రూమాన్ ప్రసంగం గ్లోబల్ సౌత్‌ను 'అభివృద్ధి చెందని'దిగా రూపొందించింది. ఈ దేశాలకు పారిశ్రామికీకరణ, ఆర్థిక విస్తరణ ద్వారా పాశ్చాత్య శైలి ఆధునికీకరణ అవసరమని సూచిస్తుంది. పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ద్వారా ఈ దేశాలకు 'అభివృద్ధి చెందడానికి' అమెరికా సహాయం చేయడానికి సిద్ధంగా ఉందని ఆయన ప్రకటించారు. ఈ వాక్చాతుర్యం అభివృద్ధి నమూనా కోసం సైద్ధాంతిక పునాదిని స్థాపించింది. ఇది పారిశ్రామికంగా లేని, వనరులు సమృద్ధిగా ఉన్న, చారిత్రాత్మకంగా వలస రాజ్యాల దేశాలను 'వెనుకబడినవి'గా పరిగణించింది. పాశ్చాత్య జోక్యం వారి పురోగతికి అవసరమైనదిగా చిత్రీకరించింది. 2020 లో ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌అండ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ జాసన్ హికెల్ ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ గ్లోబల్ గవర్నెన్స్‌లో 'ఆర్థిక వర్ణవివక్ష' ని కొనసాగించే వలసవాద శకం సూత్రాలలో పాతుకుపోయిన సంస్థలుగా అభివర్ణించారు. ఈ రెండు సంస్థలు అసమానత, పేదరికం, ఆర్థికంగా ఆధారపడటానికి ఆజ్యంపోసే నయా -ఉదారవాద నిర్మాణ సర్దుబాటు కార్యక్రమాలతో బాధపడుతున్న గ్లోబల్ సౌత్‌ను అట్టడుగుకు నెట్టివేస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రధానంగా అమెరికా, ఐరోపా దేశాలను అసమానంగా బలపరుస్తాయని ఆయన వాదించారు.ప్రొఫెసర్ హికెల్ ఈ సంస్థలలో ఓటింగ్ శక్తిలో అసమతుల్యత గురించి అంతర్ దృష్టిని ఇచ్చారు (ఉదా. బంగ్లాదేశ్ ఓటు కంటే 41 రెట్లు అధికంగా ఉన్న బ్రిటీష్ ఓటు). బ్రెట్టన్ వుడ్ కాన్ఫరెన్స్‌లో 1944లో జన్మించిన ఈ సంస్థలను ప్రధానంగా రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపాలో పునర్నిర్మాణానికి సహాయం చేయడానికి రూపొందించారు. ఆర్థిక వ్యవస్థలను స్థిరీకరించేందుకు, అభివృద్ధిని వేగవంతం చేస్తామని సంస్థలు ప్రతిజ్ఞ చేశాయి. పశ్చిమ ఐరోపాకు విదేశీ నిధులను అందించడానికి అమెరికా స్థాపించిన మార్షల్ ప్లాన్ నుండి పోటీ కారణంగా నెమ్మదిగా అభివృద్ధి చెందుతున్న దేశాల వైపు దృష్టి మళ్ళింది. ఆ తర్వాత భారత దేశం, గ్లోబల్ సౌత్‌లో చాలా వరకు, ఈ ఆర్థిక సంస్థలు నయా ఉదారవాద విధానాలను అమలు చేసే సాధనాలుగా పరిగణనపొందాయి. అయితే ఈ రెండు ప్రపంచ ఆర్థిక సంస్థల నుండి మద్దతు పొందిన దేశాలు, సమాజాలు అప్పుల ఊబిలో కూరుకుపోవడం, ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించలేకపోవడం సర్వత్రా కనిపిస్తున్నది. భారతదేశ గ్రామీణ ప్రాంతాల నుండి ఆఫ్రికాలోని సంఘర్షణ ప్రాంతాల వరకు ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ ప్రభావం గల ఖండాలు, ఆర్థిక వ్యవస్థలు, సిద్ధాంతాలు విస్తరించి ఉన్నాయి. 1990వ దశకం ప్రారంభంలో భారత ప్రభుత్వం ఐఎంఎఫ్ రుణ పరిస్థితుల ద్వారా ఒత్తిడికి గురైంది. నిర్మాణాత్మక సర్దుబాటు కార్యక్రమాలను స్వీకరించింది. మనం నేడు ఉదార ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టిన ఘనులుగా భావిస్తున్న పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ వంటి వారు స్వతహాగా ఉదారవాద విధానాలపట్ల నమ్మకం, అవగాహన ఉన్నవారు కాదని, ఈ రెండు సంస్థల షరతులకు తలవంచి, తమ ద్రవ్య సర్దుబాటుకోసం విచ్చలవిడిగా రుణాలు తీసుకోవడం ప్రారంభించిన వారేనని ఈ సందర్భంగా గమనించాలి. సబ్సిడీలను తగ్గించడం, మార్కెట్లను నియంత్రించడం, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరించడంలను ఆధునీకరణకు మార్గాలుగా వీరు చిత్రీకరించారు. కానీ మహారాష్ట్రలోని రైతులకు, 'ఆధునీకరణ' అంటే వారు అకస్మాత్తుగా కార్పొరేట్ అగ్రి బిజినెస్‌లతో పోటీపడవలసి వచ్చింది. తరచుగా అదానీ, అంబానీ వంటి శక్తివంతమైన భారతీయ కార్పొరేట్‌ల ముందు తలవంచాల్సి వచ్చింది. భారతదేశంలో, అనేక ప్రపంచ బ్యాంకు ఆర్థిక ప్రాజెక్టులు నీరు, ఇంధనం కార్యక్రమాలను సులభతరం చేయడానికి ప్రజలను స్థానభ్రంశం చేశాయి. తరచుగా ప్రభావిత జనాభా జీవనోపాధిని విస్మరిస్తారు. పర్యావరణ సమస్యలపట్ల ప్రపంచ బ్యాంకు విధానంలో కూడా ఈ వలస వారసత్వం కనిపిస్తుంది. అటవీ నిర్మూలన, భూమి క్షీణత, జీవవైవిధ్య నష్టానికి దోహదపడే శిలాజ ఇంధన ప్రాజెక్టులు, అగ్రిబిజినెస్ వెంచర్‌లకు నిధులు సమకూర్చినందుకు విమర్శలను ఎదుర్కొంది. కొన్ని ఒత్తిడుల కారణంగా ఇటీవల కాలంలో క్లైమేట్ ఫైనాన్సింగ్ పునరుత్పాదక ఇంధనం, విపత్తు తట్టుకునే ఇంధనంపై దృష్టి కేంద్రీకరించినప్పటికీ, అంతర్లీన ఆర్థిక నమూనా కార్బన్ వాణిజ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి మార్కెట్ ఆధారిత పరిష్కారాలకు ప్రాధాన్యతనిస్తూనే ఉంది. ప్రపంచ బ్యాంకు షరతులపై రుణాలు ఇవ్వడం ద్వారా ప్రపంచ పర్యావరణ సంక్షోభాలను పరిష్కరిస్తున్నట్లు పేర్కొంది. ఇది తరచుగా మార్కెట్‌కు ప్రయోజనం చేకూర్చే నమూనాలను విధించడం ద్వారా పర్యావరణ హానిని పునరావృతం చేయడం, సామాజిక అసమానతలను తీవ్రతరం చేయడం ద్వారా కూడా దోహదపడుతుంది. నేడు సంపన్న దేశాలైన అమెరికా, ఐరోపా ఆర్థికంగా అనేక సంక్షోభాలను ఎదుర్కొంటున్నాయి. వారు అనుసరిస్తున్న ఆర్థిక, అభివృద్ధి నమూనాలు ప్రశ్నార్థకం అవుతున్నాయి. కానీ, అటువంటి నమూనాలను రుణాలకు షరతుల పేరుతో తమ ప్రయోజనాలకు అనువుగా ఉండే విధంగా గ్లోబల్ సౌత్ దేశాలపై రుద్దే ప్రయత్నం ఈరెండు సంస్థలు చేస్తున్నాయి. ఈ రెండు సంస్థల నుండి రుణాలు తీసుకోవడం ప్రారంభమైన తర్వాతనే భారత దేశంలో ఆర్థిక అసమానతలు గణనీయంగా పెరుగుతూ ఉండటం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, గ్రామీణ- పట్టణ అంతరాలు పెరగడం, వ్యవసాయ- గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభాలలో చిక్కుకోవడాన్ని మనం చూస్తున్నాము. 80వ వార్షికోత్సవంలో ప్రవేశిస్తున్న ఈ రెండు సంస్థలు ప్రతిపాదించే నమూనాలు పర్యావరణానికి హానికరమైనవి. పైగా, దోపిడీ, హింసాత్మక ప్రవృత్తికి దోహదకారి అయినవని గమనించాలి. ఈ సంస్థలు స్థానికంగా కలిగించే వృద్ధి కంటే పాశ్చాత్య ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తాయి. గ్లోబల్ నార్త్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే ప్రపంచ సోపానక్రమాన్ని బలోపేతం చేస్తాయి. బహుళజాతి సంస్థలకు, సంపన్న దేశాలకు సేవలందించే ఒక ఎజెండాను ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ బ్యాంకు అనేక దేశాలను శాశ్వతమైన పరాధీనత, రుణ ఉచ్చులలో ఉంచే ఆర్థిక వ్యవస్థను శాశ్వతం చేసింది. ప్రజలు, సమాజాలు, ఆర్థిక వ్యవస్థలు, ప్రకృతిపై వారు విధ్వంసం చేసినప్పటికీ, ప్రపంచ బ్యాంక్, ఐఎఫ్ఎఫ్ ఎటువంటి జవాబుదారీతనం వహించడం లేదు. వారి సంబంధిత వ్యవస్థాపక చార్టర్‌లు వారికి చట్టపరమైన, వస్తుపరమైన జవాబుదారీతనం నుండి పూర్తి నిరోధక శక్తిని అందిస్తాయి. ఆచరణలో అవి అక్షరాలా చట్టానికి అతీతమైనవి. సామాజిక రక్షణ విధానాలు వాటి విధానాలు, కార్యకలాపాలను ఏ అర్థవంతమైన పద్ధతిలో మార్చలేవు. ప్రజాస్వామిక, వికేంద్రీకృత ఆర్థిక పాలన సూత్రాలపై స్థాపించిన కొత్త సంస్థల ద్వారా, సమానత్వం, సుస్థిరత, అన్ని దేశాల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ, ఎంపిక చేసిన కొన్నింటికి మాత్రమే కాకుండా, మనకు ప్రాథమిక నమూనా మార్పు అవసరం. ఈ కొత్త సంస్థలు నిజంగా సమ్మిళిత అభివృద్ధికి కట్టుబడి ఉండాలి. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక అభద్రత భారాన్ని భరించే వారి అన్ని స్వరాలు వినిపించేలా ఉండాలి. ప్రపంచంలోని అత్యంత పేద, అత్యంత బలహీనమైన జనాభా అవసరాలను తీర్చడానికి విధానాలు రూపొందించాలి. వారు మానవ హక్కులలో పొందుపరిచిన అభివృద్ధి విధానాలను ప్రోత్సహించాలి, పర్యావరణాన్ని పరిరక్షించాలి. భవిష్యత్ తరాలవారు గౌరవంగా, సామరస్యంగా, శాంతితో జీవించే సామర్థ్యాలను నిర్ధారించాలి. కొత్త సంస్థలు నిజమైన రుణ ఉపశమన కార్యక్రమాలకు అత్యవసరంగా మద్దతు ఇవ్వాలి. రుణాలపై ఆధారపడే విషచక్రాల నుండి దేశాలు విడిపోవడానికి సహాయపడే అనుకూలమైన ఫైనాన్సింగ్‌ను అందించాలి.

# ఎవరికి వారే యమునా తీరే




మోడీ ప్రభుత్వ దూకుడు విధానాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ మేరకు సమష్టిగా పోరాటం సాగించాలన్న లక్ష్యంతో ఏర్పడిన ఇండియా కూటమి నాయకత్వంపై విభేదాలు తలెత్తాయి. మహారాష్ట్రలో మహాయుతి కూటమి అఖండ విజయం సాధించడం, ఇండియా కూటమి భాగస్వామ్య మహావికాస్ అఘాడీ చాలా పేలవం కావడం కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, నిర్ణయాలు సరిగ్గా లేనందునే మహారాష్ట్రలో ఫలితాలు రాలేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బహిరంగంగా ధ్వజమెత్తారు. అవసరమైతే ఇండియా కూటమికి తాను నాయకత్వం వహిస్తానని ప్రకటించారు. దీంతో కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న అభిప్రాయాలు బయటపడుతున్నాయి. మమతా బెనర్జీయే నాయకత్వం వహించగల సమర్థురాలని, ఆమెకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్‌లో ఫలితాలు బాగుంటాయని ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ కూడా మమతా బెనర్జీకి మద్దతు పలుకుతున్నారు. శివసేన (యుబిటి) అధినేత కూడా మమత నాయకత్వం మంచిదే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాంగ్రెస్ మాత్రం దీనికి అంగీకరించడం లేదు. కాంగ్రెస్ అభ్యంతరం పట్టించుకోవలసిన విషయం కాదని, ఇండియా కూటమికి నాయకత్వం బాధ్యత మమతా బెనర్జీకే తప్పనిసరిగా అప్పగించాలన్నది తన అభిప్రాయమని ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ పాట్నాలో ఒక కార్యక్రమం సందర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. శివసేన (యుబిటి) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ ఇండియా కూటమి నాయకత్వం విషయమై తమ పార్టీ బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగా ఉందని ఢిల్లీలో వెల్లడించారు.కాంగ్రెస్ నాయకత్వంతో తమకు మంచి సంబంధాలున్నాయని, అయితే కూటమిని మరింత బలోపేతం చేయాలనుకుంటే ప్రతివారూ దీనిపై చర్చించాలన్న ఆసక్తితో ఉంటారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాకరే, లాలూ ప్రసాద్, శరద్ పవార్, అఖిలేశ్ యాదవ్ ఇలా ఎవరైనా సరే ఎవరు నాయకత్వం వహించడానికి అత్యంత సమర్థులో అన్న అంశంపై చర్చలు లోతుగా జరగాలని రౌత్ సూచించారు. మమతా బెనర్జీకి లాలూప్రసాద్ యాదవ్ బహిరంగంగా మద్దతు పలకడం కూటమిలోని భాగస్వాములైన పార్టీలపై ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌లో అంతర్మథనం ప్రారంభమైంది. రానున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలన్న అవసరం ఏర్పడుతోందని కాంగ్రెస్ భావిస్తోంది. వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలకు ఆర్‌జెడి కాంగ్రెస్ పొత్తుతో పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆర్‌జెడి చీఫ్ కాంగ్రెస్‌ను పక్కన పెట్టి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి మద్దతు పలకడం రాజకీయంగా చర్చకు దారి తీస్తోంది. బీహార్‌లో ఆర్‌జెడి అంతగా ప్రభావం చూపించలేకపోతోంది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలకు ఆర్‌జెడి 23 స్థానాల్లో పోటీచేయగా, కేవలం నాలుగు స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేసి మూడు స్థానాల్లో గెలుపొందింది. ఏదేమైనా హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓటమి పొందడం ఇతర రాష్ట్రాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 10న పార్లమెంట్ అనుబంధ భవనంలో కాంగ్రెస్ ఎంపిల సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభలో ఏకైక భారీ విపక్షం కాంగ్రెస్ పార్టీయేనని, ప్రతి అంశాన్నీ సమస్యను పరిష్కరించే సామర్థం కాంగ్రెస్‌కు ఉందని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నాయకత్వానికి లాలూ ప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్‌పవార్ మద్దతు పలుకుతున్నట్టు ప్రకటించిన మరునాడే రాహుల్ ఈ వ్యాఖ్య చేయడం గమనార్హం. ఇండియా కూటమి నాయకులతో మన నాయకత్వ సంబంధం హార్థికమైనదని, అందువల్ల కూటమి భాగస్వామ్య నేతల వ్యాఖ్యలకు స్పందించవద్దని, కేంద్రం లోని బిజెపి ప్రభుత్వంపై, అద్వానీ అంశంపై ఒత్తిడి పెంచడానికి పోరాటం సాగించాలని రాహుల్ సూచించినట్టు కాంగ్రెస్ ఎంపి ఒకరు పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ సమావేశాల్లో అదానీపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌కు మద్దతు విషయంలో ఆర్‌జెడి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా జరగకుండా ఆటంకం కలిగిస్తున్నారని బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేయడం ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరం ఉంది. బిజెపి, కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు వల్లనే సభ వాయిదా పడుతోందని ఆ రెండు పార్టీలు మాట్లాడడానికే ఎక్కువ అవకాశం లభిస్తోందని, తమకు అవకాశం లభించడం లేదని ఆయన ఆరోపించారు. అయితే రాజ్యసభ చైర్మన్, జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు మాత్రం ఇండియా కూటమి భాగస్వాములైన అన్ని పార్టీలు మద్దతు పలుకుతూ సంతకాలు చేశాయి. ఈ సంఘటన ఇండియా కూటమి సమైక్యంగా ఉందని చెప్పడానికి బలమైన ఉదాహరణ కాదు. చాలా అంశాల్లో ఇండియా కూటమి నేతలు ఎవరికి వారే యమునా తీరేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ కూటమికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కూటమి భాగస్వామ్య పార్టీలు చాలా వరకు కాంగ్రెస్ నాయకత్వంపై సంతృప్తిగా ఉండడం లేదు. మరో వైపు కూటమి నాయకత్వ మార్పుకు కాంగ్రెస్ మొగ్గు చూపడం లేదు.

# సిరియాలో ఇస్లామిక్ పాలనపై పశ్చిమ దేశాల భయాందోళన



రాయిటర్స్ వార్తా సంస్థ ప్రకారం, సిరియాలో అసద్ ప్రభుత్వం పతనం తరువాత మరింత కరుడుగట్టిన ఇస్లామిక్ శక్తులు దేశంలో అధికారాన్ని చేజిక్కించుకోవడానికి ప్రయత్నించవచ్చని పాశ్చాత్య, అరబ్ దేశాలు ఆందోళన చెందుతున్నాయి. వారాంతంలో, హయత్ తహ్రీర్-అల్-షామ్ (హెచ్‌టీఎస్) జిహాదీ మిలిటెంట్ల నేతృత్వంలోని ప్రతిపక్ష దళాలు డమాస్కస్‌తో సహా ప్రధాన నగరాలపై నియంత్రణను సాధించాయి. దేశం విడిచిపెట్టి రష్యాలో ఆశ్రయం పొందిన మాజీ అధ్యక్షుడు బషర్ అస్సాద్‌ను పదవీచ్యుతుడిని చేశాయి. పలువురు దౌత్యవేత్తలు, విశ్లేషకులు రాయిటర్స్‌తో మాట్లాడిన ప్రకారం.. సిరియాలో స్పష్టమైన అధికారం లేకపోవడం అస్థిరత, తీవ్రవాదానికి దారితీసే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతంలో అమెరికా, ఇజ్రాయిల్, ఇతర అరబ్ శక్తులు బలపడుతున్నాయి. "అస్సాద్ ఆకస్మిక పతనానంతరం ఒక విధమైన శూన్యం ఏర్పడింది" అని గల్ఫ్ రీసెర్చ్ సెంటర్ థింక్ ట్యాంక్ డైరెక్టర్ అబ్దెలాజీజ్ అల్-సాగెర్ రాయిటర్స్‌తో అన్నారు. 2003లో ఇరాక్, 2011లో లిబియా ప్రభుత్వాల పతనం తరువాత జరిగిన గత అంతర్యుద్ధాలను ఆయన ఎత్తి చూపారు. విపక్ష శక్తులు ఎంతగా ఛిన్నాభిన్నమయ్యాయో, సిరియాను ఎలా పాలించాలో, బహుళ వర్గాలు, జాతుల సమూహాలతో కూడిన దాని సంక్లిష్ట జనాభాను ఎలా నిర్వహించాలో ప్రస్తుతం స్పష్టమైన ప్రణాళిక లేదని ఒక పాశ్చాత్య దౌత్యవేత్త కూడా చెప్పారు. ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్ గతంలో ఐసిస్) వంటి తీవ్రవాద గ్రూపులు విజృంభించేందుకు అవకాశం ఉండటంతో సిరియాలో అరాచకం రాజ్యమేలే ప్రమాదం ఉన్నదన్న భయాన్ని ఆయన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, సిరియాలో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉన్నప్పటికీ, అసద్ ప్రభుత్వం పతనం ఇప్పటికీ యూదు రాజ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని ఇజ్రాయిల్ నిపుణులు భావిస్తున్నారు. "సరిహద్దు సమీపంలో తీవ్రవాద కార్యకలాపాల పెరుగుదల, స్పష్టమైన అధికారం లేకపోవడంపై ఆందోళనలు ఉన్నప్పటికీ, తిరుగుబాటుదారుల సైనిక సామర్థ్యం ఇరాన్, దాని ప్రాక్సీలతో పోల్చదగినది కాదు" అని ఇజ్రాయెలీ థింక్ ట్యాంక్‌లోని సీనియర్ పరిశోధకుడు కార్మిట్ వాలెన్సి రాయిటర్స్‌తో చెప్పారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా అసద్ పతనాన్ని ఆహ్వానించారు. అయితే ఆకస్మిక అధికార మార్పు సిరియాకు "ప్రమాదం, అనిశ్చితి" కాలాన్ని సృష్టించిందని అంగీకరిం చారు. గత రెండు రోజులుగా, సిరియాలోని ఐఎస్ స్థావరాలపై అమెరికా దళాలు డజన్ల కొద్దీ వైమానిక దాడులు నిర్వహించి, తీవ్రవాద గ్రూపు మళ్లీ బలపడకుండా నిరోధించాయి. గోలన్ హైట్స్ వద్ద సిరియాతోగల సైన్య రహిత బఫర్ జోన్‌ను దాటి ఇజ్రాయిల్ ముందుకు రావడానికి వాషింగ్టన్ కూడా మద్దతునిచ్చింది. సిరియా ఆధారిత మిలిటెంట్లు సరిహద్దు ప్రాంతాలను స్వాధీనం చేసుకోకుండా, భవిష్యత్తులో ఇజ్రాయిల్‌పై దాడిని ప్రారంభించకుండా నిరోధించేందుకే ఈ చొరబాటు అని ఇజ్రాయిల్ డిఫెన్స్ ఫోర్సెస్ పేర్కొంది.